దాసభారతీ ప్రచురణలు :

# బా ట సా రి

[ గూఢార్థకావ్యము ]

కృతికర్త

మహాకవి

## శ్రీ ఆదిభట్ల నారాయణదాసు


: సంపాదకుడు :

ఆచార్య శ్రీ యస్వీ జోగారావు,

ఎం. ఏ., పిహెచ్. డి.

ఆంధ్ర విశ్వకళా పరిషత్తు, వాల్తేరు.



ప్రచురణ

కఱ్ఱా శ్యామలదేవి

ఆఱవ కూర్పు

1000 ప్రతులు

నవంబరు 1979

సర్వస్వామ్య సంకలితము

ప్రాప్తిస్థానము :

కర్రా శ్యామలదేవి

C/o శ్రీ కర్రా ఈశ్వరరావు

శ్యామలానగర్

గుంటూరు–6

వెల : 4 రూ॥లు

---

ముద్రణ

వెల్‌కమ్ ప్రెస్, ప్రైవేట్ లిమిటెడ్. గుంటూరు–2.

లెప్సీప్ శ్రీ విజ్ఞాన మంజూష.

*Prof.* **S. V. JOGA RAO,** *M. A., Ph. D.*
HEAD OF THE DEPARTMENT OF TELUGU
Andra University, waltair
(Formerly Professor of Telugu
University of Leningrad U. S. S. R.)
Syndicate member, Andhra University.

# సంపాదకీయము

## దాసభారతి

జీవితము నొక కాలక్షేపముగా గాక ఒక కఠోర వ్యాసంగముగా, ఒక కళాకేళిగా, ఒక మహాతపస్సుగా, ఒక మధురానుభవముగా గడపిన మహాభాగు డతడు. అతని పండిన గుండెనుండి బాహిరిల్లిన దొక బహుముఖీన సాహిత్యము. అందు శ్రవ్య దృశ్య కావ్యములు గలవు. హరికథలు గలవు, హాస్యకథలుకలవు, శతకములు గలవు. వ్యాసములుగలవు. విమర్శలు గలవు. పద పద్య గద్యములు వేసిన వాలకము లనేకము గలవు. బహు భాషా వైదుష్య ఫలములు గలవు. కాని చిత్రము, అంతటి సారస్వత మహాస్రష్టకు, అంతటి కవితాంతర్ద్రష్టకు హరికథా పితామహుడుగా మాత్రమే పేరు మిగిలినది. ఆదిశంకరు డంత మహాకవియయ్యు, వివేకానందు డంత విశ్వకవియయ్యు చివరికి ప్రవక్తలుగా మాత్రమే వారు లబ్ధ ప్రతిష్ఠులైరి. ఒక అన్నమయ్య, ఒక క్షేత్రయ్య, ఒక త్యాగయ్య – కవితా సరస్వతీ కళాస్థానము లంటిన సరసాగ్రేసర చక్రవర్తులయ్యు వీను మిగిలిన వాగ్గేయకారులుగా మాత్రమే వాసికెక్కిరి. కవి చరిత్ర గ్రంథము లందు వారి పేరులు కానరావు. ఏల ? వారి వారి ప్రధాన కర్మ క్షేత్రములు వేరు వేరు. అట్టిదే యైనది ఆదిభట్ల వారి సంగతి. కవిత కాదు వారి ప్రధానకర్మ క్షేత్రము. హరికథ వారి జీవిత సర్వస్వము.

## గ్రంథపరికల్పన సముద్దేశము

వారి 46 కృతులలో 14 హరికథలు (14 సంపుటములు – 21 కథలు). హరి దాసులు వల్లెవేసి కొనుటయే గాని వానికి సాహిత్య జగత్తున పఠన పాఠనములు లేవు. 13 అచ్చ తెలుగు కృతులు. ప్రాచీనములైన అచ్చ తెలుగు కృతులే తెలుగు వారి కచ్చివచ్చినవి కావు. ఒక యెనిమిది కృతులు కేవల సంస్కృత భాషా ఘటి తములు. అన్యుల గీర్వాణమునకును హర్షించు ఆంధ్రులు తమ సంస్కృతము నెందు

లకోగాని అంత సరకు చేయదు. మిగిలిన వానిలో సుమారేడు అనువాదములు. సంస్కృతము నుండి చేసిన తెనిగింపులను దాసుగారు అచ్చ తెలుగుననే వెలయింతు రన్నది వారి శపథము. కాకున్న ఆదినుండి అనువాద సాహిత్యమున కలవాటు పడిన మనవారు కనీస మీ కృతుల నైన కొతరు చేయకుందురా ? ఆయా కారణములచే దాసుగారి సాహిత్యమునకు రావలసినంత పేరు ప్రతిష్ఠలు రాలేదు. కాని ఆ హరి కథలలో అపురూపమైన క్రమకపితాగానముకలదు. ఆ అచ్చతెలుగు కృతులలో వెనుకటి కృతులకంటెను వెక్కసమైన నియమ మున్నను అతిమాత్రమైనహృద్య మైన వైశద్య మున్నది. సర్వ పూర్వాంధ్ర ప్రౌఢ ప్రాబంధికుల గాఢపాక మగు సంస్కృతమునకు లేని చవి యున్నది. ఆ సంస్కృత కృతులలో కింకుర్వాణ గీర్వాణములైన ప్రయోగవిశేషములు గలవు. కాళిదాస కళాకౌశలము గలదు. కాదంబరీ స్వాదుత్వము గలదు, పండిత శుండాలముల శ్లాఘా శిరః కంప సమర్థ సామగ్రి గలదు. ఆ యనువాదములు మూలము మాలిమిని దక్కగొన్న వయ్యు స్వతంత్ర కృతి ప్రతిపత్తిని గల్గినట్లు కౌశల పేశలములై యున్నవి.

## కవిత్వపరమార్థము

ఇక కవితానుశీలన మొంచుక: శ్రావ్యమైన శబ్దముద్వారా రమ్యమైన అర్థమును హృద్యమైన అనుభూతిగా పరిణమింప జేయునది కవిత్వమని నే నెరిగిన పర్వ నిర్వచనముల సారాంశము. శ్రావ్యమైన శబ్దము అనగా అనురూప శబ్దజాల పునః పునరావృత్తి యని కాదు. లేక కొందరనుకొనునట్లు ఉచ్చారణ సులభములై కర్ణ శ్రవః పేయములైన వనియుగాదు. సందర్భ సుందరములై, తదర్థశక్తి సందీపకములై ధ్వనిచేత స్ఫురణకరణ పటువులై వీనులున్న మది కెంచునట్టివి. రమ్యమైన అర్థ మనగా రాకేందు రేఖకాదు, రాజీవ రాజికాదు, రజనీ ప్రియసఖము రమణీ మణి ముఖము కాదు – కవి కనీనికాపనీత మైన, యొక నిష్ఠుర కుష్ఠరోగి కృమికుల సంకుల కులాయము కాయము, ఒక ముష్టివాని ముదనష్టపు మొగము కూడ రసజ్ఞజనమనోజ్ఞ ములే యగును. అలౌకిక లక్షణమైన రసానుభవ రహస్య మదే. హృదయమైన యను భూతి యనగా ఉషస్సుషమాసుభగమైన యొక శుభ సమయమున ఉపరితల మరు ణారుణ కుందలిత శిలామండలమై, శిఖరాంచలము సద్యోభ్యుదిత బాలభాను రోచి ర్వీచీ సముజ్జ్వలమై, హిమనిర్ఝరోప క్రమ రమణీయమై కన్పట్టు కాంచనగంగాశైల శృంగమును చూచినంత కలుగు సురుచిరానుభూతి కాదు. ఆ మహిమాలయమైన

హిమాలయ దృశ్యమున శశాంక శేఖరుని జటా విటంకము స్ఫురింపవలె. ప్రియ వల్లభముక్త సల్లలిత సంగీతము విన్నప్పుడు కాదు తదుపరి తదాయల్లక ఘటమున నున్నప్పుడు మనఃకర్ణ కుహరమున ఆ మధురస్మృతి మారెలుగిచ్చునప్పు డదీ యనుభూతి, వడసపెట్టి జిలేబీల నొక యద్దసేరు అరగించినప్పుడు కాదు అపూర్వ విపణిలో అద్దముల ముందు అందమైన పళ్లెరమునందు తెరుగా పేర్చబడిన పలు పేటల కెంపుల డప్పుడుగళ్ళల వలె నున్న వానిని నోరూర కన్నార గాంచినప్పు డదీ గుండియ గుత్తకొన్న యనుభూతి. ఆయా వస్త్వింద్రియ సన్నికర్షము వలన అప్పటి కప్పు డేదో యొక లౌకికవాసనా వాసితమైన అనుభూతి ప్రతి పశువు, శిశువు, క్రిమి, కీటకము, **గూడ** పొందును. అనుభోక్త మానవుడే కానక్కర లేదు. సర్వ జ్ఞానేంద్రియములకును సాక్షిభూత మైనది మనస్సు. ఆ మనశ్శక్తి పండిన అదృష్ట వంతుడు మానవుడు. జన్మతః ప్రాప్త సంస్కారముతో, స్వయం కృషి ప్రలబ్ధ పరిణతితో, ఆలోచనాశీలమైన మనస్సుతో, నైక భావ వ్యక్తీకరణ శక్తివంతమైన వాక్కుతో, పశుప్రపంచము నుండి తన పార్థక్యమును సార్థకముగ నిరూపించుకొని ఏ విషయము నైన ఆత్మసాక్షికముగ అనుభవింప గలవాడు ఆవిష్కరింప గలవాడు మానవుడు. అందుచే అతడు పొందు అనుభూతి మందలో నొకడు పొందినట్లుండ గూడదు. మందిలో నొకడు పొందినట్లుండవలె. కేవల రుచిజీవి పశువు. అభిరుచి జీవి మానవుడు.

## దాసుగారి కవితాశయములు :

పూర్వోక్త నిర్వచన పరమార్థమునకు లక్ష్య భూతమైన కవితాపదార్థము కావలసినంత గలదు దాసుగారి కృతులలో. ముందు కవి యన్నను కవిత్వమన్నను ఆయనకున్న ఆశయము లెట్టివో పరిశీలింతము :

“కవి స్సాక్షా త్త్రయీ మూర్తిః కావ్య మేతచ్చరాచరమ్
న కశ్చి ద్వస్తుతో భేదః కార్యకారణయో స్తయోః”

అని వారి వక్కాణ (చూ. కచ్ఛపి–పుట 49), కావ్యము లోక మంతటిని లోంగొనగలదనియు, కవి వేదమూర్తియైన భగవంతుని వంటి వాడనియు, అనగా అత డొక మహాస్రష్టయనియు, కవికిని కావ్యమునకును గల యనుబంధ మవినాభావ మనియు, అనగా కావ్యమతని అంతరంగ సంతాన మనియు భావము. అంతటి ఆకాశములో లోకబాంధవు డనిపించుకొన్న వాడెట్లు ఏకైక వ్యక్తిగా

రాణించుచున్నదో అట్టి లోకములో ప్రతిభావంతుడైన కవి యొక్కడే పరమ నిష్ఠాగా పరిగణింపదగినవాడనియు, చతుర్విధ పురుషార్థములకును కావ్యమే ఏకైక సాధనమనియు సంగీతము పుష్పమైతే సాహిత్యము తత్పరాగ మనియు, ఆ రసికతయే ఫలమనియు. కైవల్యమే తద్రస మనియు, దాసుగారి యభిప్రాయము (చూ. పుట 49). మరియొకచో ఆయన సత్కవి యొక్క ఆంతర్యము నిట్లు సంభావించిరి-అతడు సర్వోపకారి. సర్వభూతదయుడు, పరవశ సుఖయోగుడు, చిత్ర సంకల్ప భోగుడు. దైవాధీన మనః ప్రవృత్తి గలవాడు గాక స్వతంత్ర రచనానిపుణుడు, పరమార్థ చిత్తుడు. సత్య నిష్ఠుడు, కళాచణుడు అని (చూ. పుట 79). కవి యన్నను, కావ్య మన్నను ఇంతటి సముదాత్త భావన చేసిన అంతర్వాణి లరుదు. సత్కవి లక్షణము లన్నియు ఆయన తనలోనికి తాను తొంగి చూసుకొని చేసిన నిర్దేశములే యని ఆయన నెరిగిన వారందరు గ్రహింపగలరు. సత్కవి తన కావ్య దర్పణమున సర్వపదార్థములను విశకలితముగా ప్రతిఫలింప జేయగలడు. అతని వలె లోక కల్యాణ కరణ మన్యుల కసాధ్యము. ఎంత ప్రతిభను ప్రదర్శించి శైలీ లాలిత్యము జాలువార ఎంత రసవంతముగా చెప్పినను“తారాశశాంకము”వంటి కావ్య మసత్కావ్యమే యగుననియు వారి ఆశయము (చూ. పుట 50). ఆశయముకాదు ఆచరణము. తమ పలుకృతులలో వర్ణనల రూపముగను, ఉపమాద్యలంకారముల రూపముగను, విషయగతముగా తగిన సందర్భములు వచ్చినపుడు సరేసరి, ఎన్ని లౌకిక విషయాలను వాని ప్రాణస్నాయువులను బట్టి పరిశీలించిరో చెప్పలేను. తమ హరికథాదిక కృతులలో భక్తిసుధలను సూక్తి సుధలను నిక్షేపించుట కాదు. దేశమంతయు తిరిగి తిరిగి, ఊరూర, వాడవాడల, హరికథా కాలక్షేపములు సేయుచు, నవమ నవమ సందర్భములు కల్పించుకొని భగవద్భక్తిని, దేశభక్తిని, సమాజ విమర్శను, భారతీయ భవ్యధర్మమును తన జన్మ కర్తవ్యముగ భావించి ప్రచారము చేసినారు దాసుగారు. 8-3-1933 న విశాఖపట్టణమున జరిగిన యొక మహాసభలో “శృంగార సర్వజ్ఞ” బిరుద ప్రదానమున కర్హులైన దాసుగారు తమ కృతులందు సలలిత శృంగారమును సముచితముగ పోషించుటయేగాని తారాశశాంకకారుని వలె నెక్కుడను ఇంచుకంత మేర మీరిన వారు గారు.

## సహజకవితాశాలి :

“సహజ కవిత్వవాది”నివరించి చెప్పుచు వారు - ఏ వేదబములు లేక కావ్య దోషముల నుజ్జగించి ఆనందోపదేశములు జనానీకమునకు కలుగునట్లు జగద్ధితముగ

కవిత చెప్పుననిరి. "పెంతవలెఁ బ్రాఁత సంగతి నెల్లఁ దించు" ననిరి (పుట ౯౦). దాసుగా రెక్కువగా చెప్పినవి ప్రాఁతకథలే. కాని ఆ చెప్పుటలో ప్రతి ప్రత్న కథ యందు నొక నూత్న పరిష్కారమును జూపిరి. అసలు కవితలో నున్న రహస్యమే అది :

"దృష్ట పూర్వా అపిహ్యర్థాః కావ్యే రస పరిగ్రహాత్
సర్వే నవా ఇవా భాంతి । మధుమాస ఇవ ద్రుమాః

అవి ఆలంకారిక వచనము. సహజకవిత్వశాలి యనుటలో వారి యుద్దేశము Poet by temperament – అనగా "I am a poet inspite of myself" అని వక్కాణించిన బైరను మహాకవి వంటి వాడని. అసలాయనయే ఆ సహజ కవిత్వశాలి. ఏ విద్యా విషయమునకు గురువు లేనట్లే ఆయనకు కవితా గురువులును లేరు. ఆయన కళలకు భగవంతుడే గురువు, విజ్ఞతకు లోకమే గురువు, కవితకు హృదయమే గురువు. సహజ కవిత్వ మనగా నెట్లుండ వలెనో దాసుగా రెంత చక్కగా చెప్పిరో చూడుడు;

గీ॥ సాగి కమ్మెచ్చునన్ వచ్చు తీఁగ కరణి
సాలె పురుగు కడుపులోని నూలు వలెను
దబ్బునన్ దొర్లి పడు కొండదార మాడ్కి
సహజ కవిత బయల్వెడి సన్నుతిఁగను. (పుట 49)

ఆ యుపమ లనుపమములు. సత్య ప్రత్యయ స్థాపనాచార్యకములు. ఎట పట్టి చూచి నను ఆయక కవిత్వ మలవోక చెప్పినట్లుండును. సహజత్వ ముట్టి పడుచుండును. వ్యాసపీఠమువజ్జ బాసికపట్టు వేసికొని గంటముతో కవితాకలకంఠికి గండక త్తెర వేయునట్లుండదు. స్నానశాలలో జలయంత్రపు తుంతుర్వని మేన త్రుళ్లిన లాడి నంత బయల్వెడలు కూనరాగము వలెనుండును. బహుజన్మాంతర సాంద్ర సంస్కార బలమున ఆయన అలవోకగా చేసిన అధరస్పందము లందును మధురిమలు తొణికిన లాడుచుండును. ఆ పద్యము, లా పదము, లా కూర్పు, లా యూహలు ఫ్లాస్కునుండి కప్పులోపోసిన కాఫీ ద్రవనవోష్ణతవలె సద్యః స్వాద్యముగానుండును. సహజకవి – "బ్రతుకున సుంకం బెఱుఁగక – స్వతంత్ర రాజ్యంబు సేయు ప్రభువు వలె'.... పతివ్రతవలె సత్యవ్రతి వలె నిత్యసంతోషియని యొకచో వ్రాక్రుచ్చిరి

(పుట 59). అంత సహజకవిత్వశాలి కనుకనే ఆయన అంత సర్వతంత్ర స్వతంత్రు డాయెను.

"ఎందుకో పెద్దలు పడిక ట్లేర్పఱిచిరి
యాట పాటలు గొల్వున కనువగునటు
తెల్లముగ నున్న నలిగిన తెన్ను మాని
త్రొక్కఁబెడత్రోవ నా వంటి నిక్కఁబోతు" (పుట 48)

అది పెద్దలు నడచిన క్షుణ్ణ మార్గ మైనను తన కంత పడదని గడుసుగా సూచించిరి. "మురారే స్తృతీయః పంథాః" అన్నట్టిది. అయితే మురారి గుణములు క్లిష్టము. కవితా జీవాతువులైన కావ్య హేతువులలో ప్రతిభ గరీయసి. అది కవితకు ప్రాణ సారము. ప్రతిభా సహకృతమైన సృష్టి నిత్య ప్రత్యగ్రము. ఎప్పటికప్పుడేదో యొక నవ్యానిస్పృక్ష తత్స్వభావ జీవలక్షణము. అందుచే దాసుగారివలె ప్రతిభా సమగ్రు డైన కవి పూర్వకవి ప్రౌఢ మార్గములు తన కెంత నచ్చియున్నను తన పంథ తా నేర్పఱుచుకొనును. జీవితమున మహాజన మార్గానుసరణ మవశ్య ముపాదేయమే గాని సాహిత్యమున ప్రతికవియు ఎవరి దారి వారు చూచుకొనుటయే మంచిది. ప్రతిభావంతులైన ప్రాచీన మహాకవు లందరు చేసినపని యదియే. లేకున్న కవిజగత్తున వారికొక వ్యక్తిత్వమే లేదు. విశిష్ట ప్రసక్తి యుండదు. దాసుగారి యూహ యదే.

## ప్రాచీనకవి ప్రతిపత్తి :

అయితే తృణీకృత బ్రహ్మపురందరుడైన ఆయన దుర్విదగ్ధులగు ప్రతి స్పర్థులకొక పెడసరపు క్రొవ్వువలె గన్పింతురు గాని హద్దుమీరిన యహంకారము గాదు వారిది. ప్రాచీనుల మీదను పెద్దల మీదను గౌరవములేని గర్విష్ఠులుకారు. తన "జగజ్జోతి"కి తాను వ్రాసికొన్న పద్య పీఠికలో—

"కావ్య రచనకు వాల్మీకి కావలయును
తగును వ్యాసుఁ డొకండె శాస్త్రంబుఁ దెలుప
శక్తి లేమి నెఱిఁగియు లజ్జనొఱంగి
వేత్తవలె నటియించెద విధి వశమున."

అనియు ఈ 'కచ్ఛపి' 50 వ పుటలో—

"కాళిదాసుని రఘువంశ కావ్యముఁ గనుఁ
గొనియు, భవభూతి నాటకమును జదివియు
బాణు గద్యమరసియుఁ గవనము జెప్ప
వెఱవఁ దద్దిర నా వంటి వెఱ్ఱివాఁడు"

అనియు తన వినీతిని మనస్వాను వినిస్సృత మధురాభిరుచి స్రవంతిగ ప్రకటించు కొనిరి. ఇంకను వలుకృతుల పలుతావుల వారి కవితాభిరుచులు కొన్ని ప్రకటితము లైనవి. ప్రహ్లాద చరిత్ర పీఠికలో —

"పూర్వ కవు లందరున్ గను పూజ్యు లందు
భాగవతు లయి గోస్వనీ పాకముగను
గృతు లొనర్చు నధికుల సంస్కృతమున జయ
దేవుఁ దెనుఁగునఁ బోతనం దెలిసి యెంతు"

నని చెప్పుకొనిరి. మరికొన్ని తావులగూడ వీరిరువురను ప్రశంసించిరి. దాసుగారికి వీరిపై నేదో ప్రత్యేకమైన మక్కువ యున్నదన్నమాట. దానికింకేమి కారణమై యుండును ? ఆ యిరువురు నీయన వలెనే జీవనమునను, కవనమునను పరమ భాగ వతులు, ద్రాక్షాపాక రిరంసువులు . అంతేగాక కవి పిన్నటనుండియు పోతన భాగవత మీయనకు భావగతము. పంచవర్ష దేశీయమైన ప్రాయమున భాగవత పఠన ప్రావీణ్యమునకు బహుమతి నందిరి. ఉపరి పోతనయు నీయనయు సహజ పాండిత్యధురీణులు, అంత్యప్రాస ప్రవణులు, ప్రవీణులు. జయదేవుఁడు నీయనయు మధుర సంగీత మధితాంతరంగులు. వెరసి మువ్వురును పరమభావుక పట్టభద్రులు, ఈయన కించునట్టి మరియొక జగదేక మహాకవి గలఁడు. "షేక్స్పియరుని వంటి కవి న భూతో న భవిష్యతి" అనియు, "తన కావ్య దర్పణంబున జగము నెల్లఁ జూపిన మహానుభావుఁడు భారతీయులలో వ్యాసుఁడు, ఆంగ్లేయులలో షేక్స్పియరని నా యభిప్రాయము" అనియు తన 'నవరస తరంగిణి' పీఠికలో ఢంకా బజాయించి చెప్పిరి. కాళిదాసు కంటెను షేక్స్పియరు నధికునిగా సంభావించిరి. దానికి కారణము షేక్స్పియరు కవి"జగచ్చక్షు వగుటయేకాదు_ "షేక్స్పియరుడు సహజ పండితుఁడు స్వతంత్ర కల్పనా చతురుఁడు, పరుల కట్టుపాట్లకు లొంగక యథేచ్ఛగాఁ గావ్యంబు

లొనర్చెను. మఱియుం దెస్యశబ్దంబులను నిజేచ్ఛానుసారార్థంబుల వినియోగిం చెను. కాళిదాసుడు ప్రాచీన నిబంధనములకు లోబడి కృతు లొనర్చె." (చూ. శ్రీ నారాయణదాస వ్యాసకీరము – పుట 163). ఈయన కచ్చిపచ్చిన గుణములే షేక్స్పియరులో నున్నవి. అందులకే ఈయన కంత నచ్చినా డాయన.

## సదసత్కావ్యవివేచనము :

ఆ షేక్స్పియర్కాళిదాసుల రసపోషణ విషయమై తాము రచించిన బృహద్గ్రంథము 'నవరస తరంగిణి' పీఠికలో సదసత్కావ్యముల గురించి తెల్పుచు దాసుగారు – "మనసున కింపగు శబ్దార్థ సమూహము కావ్య మనదగినది. జనుల కే శబ్దార్థసమూహమువలన మనసున కుల్లాసము గలిగి సత్కర్మాచరణమున నుత్సాహము కల్గునో యట్టిది సత్కావ్యము. జనులకు భయ శోక జుగుప్సా క్రోధ ములం బుట్టించి దుర్మార్గమునకుం బురికొల్పునది యసత్కావ్యము." అనియు, అందులోనే కవిత్వ ముఖ్యలక్షణమును, ప్రయోజనమును విశదీకరించుచు, "రసము చెడనీయక యనుకరిష్ఠిగ చెప్పుట, సందర్భశుద్ధి గల పదప్రయోగము, స్వతంత్ర ముగ కథను గల్పించి యపూర్వ మగు నూహం దెల్పుట, అతుకుంచక పద్యము లల్లుట. పండిత పామర రంజకముగ మృదుమధురోచిత శబ్దంబుల న్పొందు పరుచుటయు కవిత్వమున ముఖ్యాంశములు. సర్వసాధారణానుభవమును యథోచితం బుగం దెల్పి జనుల హృదయంబుల కెల్ల రస ముప్పతిల్లంజేసి నీతి నోధించుటయే కవితకుందగు ప్రయోజనము" అని యుద్ఘాటించిరి. వేరొకచో – "ఖ్యాతిమీర మంచి కావ్యమున్ విరచించి కవి తాను తరించి లోకమున్ దరింపించు" ననిరి. తమ ప్రహ్లాదచరిత్ర పీఠికలో – అంధప్రాయమైన పూర్వ ప్రబంధానుకరణమును గర్హించిరి. ప్రౌఢకల్పనల పేర అనుస్మృతమగుక్లిష్టభావనా మార్గమును నిరసించిరి అప్రసిద్ధములు, అప్రయుక్తములు నగు పదముల ప్రయోగము నీసడించిరి. వైశద్య మనుపేర పేలవత్వము ప్రదర్శించుటను తెగడిరి. (చూ. కచ్ఛపి – పుట – 13). లోకపు మానిసులలో తలచినట్లు చెప్పువారును, చెప్పినట్లు చేయువారును మిక్కిలి యరుదు. ఆ యరుదైన వారిలో మిగుల నరుదైనవారు భావితాంతఃకరణ శిరోమణి దాసుగారు. ఆయన ప్రకటించిన కవితాశయము లెల్ల ఆయనకవిత కవశ్యము చెల్లును.

౭.క మధురాశయములు :

తమ దైన మరియొక మధురాశయమునే భంగ్యంతరముగ సాంగత్య మాట కమున నిట్లు సూచించిరి.

సీ॥ చిఱుతాలపై జిలజిలఁబాఱు సెలయేటి
      నీటిపై అటమటీ దాఁటు జూచి
నానాట సరివాటు బూని పిల్లనఁ జేర
      వచ్చు జింకల కూర్మి పాటు జూచి
మరుఁగులఁ జెఱలాడి జెదిరిపు బొమ్మలఁ
      బొలియించు నేమఁగు పోటు జూచి
దుమ్మి ముద్దుగొనుచు దొడ్డ్యాలల తోడ
      నాటాడు చెంచెత నీటు జూచి

వర్ణనము సేయుచున్ ధారి వనములందుఁ
బలుకకంబుల పిట్టల పలుకులటును
స్వరము గట్టుచుఁ జెట్టుల పట్టులందు
పద్యములు వ్రాయు భాగ్యంబు వచ్చు నెప్పుడు ?"

అసలు దాసుగారి వింత నిసర్గ మధుర ప్రకృతిని, బహుళ కళా సురభికాప్త్రని జేసి నది వారి యభిజన మర్యాద నావరించిన సువర్ణముఖీ సజీవ స్రోతస్వినీ పరమ రమణీయ పరిసర ప్రకృతి. ప్రకృతిసావిత్రిని రసప్రపూర్ణగా భావించిన ఆ మహాను భావుడా తరంగిణీ సముత్తుంగ తరంగముల గమల గలగలలలో పరిస్థ పాసర నికుంజ కేకీరవ సంకుల కింకిరాత సమరేకళా హాహాహ్వా కవిత లలిత కల కూజి తములలో వినిపించిన సంగీత సరస్వతి కప్పుకే ప్రపంచలను, కనిపించిన కవితా సరస్వతీ దరహాసములను తన కళాభిరుచి వికాసమునకు సంచకరువుగా గ్రహించెను.

# దాసకవితాదర్శనము

## కవిత్వ మహత్వము :

దాసుగారి నిర్యాణానంతరము 2౮-1-1945 తేది ఆంధ్రపత్రికలో శ్రీచెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు "గానమునందు వలెనే కవిత్వమందుగూడ శ్రీదాసుగారికి విశిష్ట స్థాన మీయక తప్పదు" అని వక్కాణించి యుండిరి. ఆ వైశిష్ట్య మెట్టిదియో యథావకాశముగా పరిశీలింతము. ఏ కవికైనను అతని సాహితీసర్గమునకు ప్రధానము లైన యుపాధులునాలుగు; ఊహాశాలిత (Imagination), అనుశీలనము (Observation), విషయజ్ఞత (Information), అనుభవము (Experience). కవి సామాన్యుడైతే అత డే విషయము నే యుపాధి నాశ్రయించి ఆవిష్కరించుచున్నాడో తెలిపోవును. అదే మహాకవియైతే అతడు సర్వమును అనుభూతి సాక్షికముగనే ఆవిష్కరించినట్లుండును. అయితే మహాకవియును సామాన్యకవివలె సంఘోప జీవియే. ఇరువురి అనుభవ పరిణామమునకు నొక అవధియుండును. అతడెంత మహాకవియైనను తత్కావ్యగత సర్వవిషయములు నతని అనుభూతి పరిధిలోనివేయై యుండుట కవకాశములేదు. కాని యతడు ప్రతివిషయమును తన ప్రతిభాప్రకర్ష మున మనశ్చక్షువు ముందు సాక్షాత్కరింపజేసికొని, అంతస్సన్నిధి చేసికొని తా ననుభ వించినట్లుగనే ఆవిష్కరించును. అందులకే సామాన్య కవులవాక్కులు చెవికెక్కవు, మదికెక్కవు. అందు పేలవత్వమే గాని మార్దవముండదు. కాఠిన్యమే గాని మసృణత్వముండదు. మహాకవుల వాక్కులు సద్యోహృద్యములు, సహృదయ నైవేద్యములు, శక్తిమంతములు. అర్థగంభీరములు, చిరస్మరణీయములు. లోకమున శృంగారమును పోషించిన కవు లెందరు లేరు ? అందులో నెందరు కాళిదాస భట్ట బాణ జయదేవామరుకుల చాయలకు రాగలరు ? అట్టి మహాకవులును కాక, వట్టి సామాన్యులునుగాక మధ్యస్థముగా మరియొక కోవ కవులుగలరు — విదగ్ధమాత్రులు. తరచు మన మెప్పులకు పాత్రులైన కవులలో ముఖ్యులు ముప్వీసము వీరే. సామాన్యకవుల చేతిలో ఇత్తడి ఇత్తడియే, పుత్తడి పుత్తడియే; పిండలి పిండలియే పిప్పి పిప్పియే. అదే విదగ్ధుని చేతిలో నైతే నిరాకార కనకశలాక నిపుణతమై నగిషీలు చెక్కుకొనును, నగల రూపము ధరించును. మహాకవి చేతిలో ఇత్తడి గూడ పుత్తడియగును. ఇదేభేదము. ఆకోవకు జెందిన మహాకవులలో కోటికి పడగెత్తిన వాడు నారాయణదాసు. ఏమందురా ?—

తేటగీ॥ తొల్లింటి వారు చదువుకొను పెల్ల
 తోడివారలకుఁ జెంద్రోవ జూపుటకు,
మళ్ళి పుట్టెడు తెపుల్ మాన్పించు మంచి
 మందిచ్చి నిచ్చలుం బ్రతికించు కొఱకు. (కప్పుపి-పుట 49)

భారతీయుడైన మహాకవియే అనగలడీ మాట.

"ధరణిం జీఁకటివేళ దప్పు వెలుఁగున్ దర్శించు కందోయికి
న్మఱి యే వస్తువులైనఁ దోఁచనటు నిన్ ధ్యానించు నవ్వాని క
ద్దిర యాలోకవికారముల్ మఱి రవంతేనిం గనన్రావుగా
అరయంగాఁ దన జీవితంబున మహాత్మా ! సూర్యనారాయణా !

(కప్పుపి – పుట 58)

అమృతున్ బంగరుసుంది దాని దగు చాయన్ వేఱు వేయంగ శ
క్యము కానట్టుల నిజగం బెడపరా పర్యాయరె విన్నుంచె; చ
క్రమునం గోణము రీతి నారయఁగ నీతై త్రిలోక్య మేపారి నా
శము శ యందునఁ జెందుచుండు వరమేశా ! సూర్యనారాయణా !

(కప్పుపి -- పుట 58)

ఆ ఊహలలో నున్నది మహాత్త్వము, దాని నుచితోపమముగ విన్యసించుటలో నున్నది కవిత్వము.

ఏవంవిధ కవితాదర్శన మనోజ్ఞమైనవి డాక్టరుగారి బాటసారి. ఇది బహువార ములు విశ్వవిద్యాలయ పట్టపరీక్షలకు పఠనీయమై ఒకతరము క్రిందట విశేషప్రచార మునందుండిన కావ్యరాజము. అవిద్యావరణములో అవతరించిన మానవజీవితము ప్రజ్ఞానసిద్ధివడసి సార్థకమగుట యిందలి వస్తుతత్త్వము. ఇది యొక గూఢవస్తుమయ కావ్యము. (Allegorical Poem). సంస్కృతమున నెప్పుడో భట్టోద్భటుడు కుమారసంభవమును గూఢవస్తుమయ కావ్యముగా దీర్చినాడు. కృష్ణమిశ్రుని 'ప్రబోధ చంద్రోదయము' వేదాంత దేశికుని 'సంకల్పసూర్యోదయము' నీతరగతికి చెందినవే. **తెనుగున పింగళి సూరనగారి 'కళాపూర్ణోదయము', చల్లాసూరయగారి 'వివేకవిజయము',**

విరచించినారని 'తిర్యగ్విద్వన్మహాసభ', "మహారణ్యపురాధిపత్యము", ఇటీవల వెలసిన చేబ్రోలు (గుంటూరు జిల్లా) వాస్తవ్యులు శ్రీ శేషగిరిరాయల 'మహాకాలీనము', మున్నగునవి కూడ అట్టి సాంకేతికరచనతో సాగినరచనలే. బాటసారియందు ప్రకోప సంబోధనయాదులందు వలె వేదాంత పరమైన యొక మహార్థ వివేచన పరంపర క్రమముగా సాగినది. విషయము స్వభావతః గహనమయ్యు రచన ప్రసాద గుణ ప్రధానమైనందున భావుకున కది యెల్ల కరబదరమైనది. దీని రచనా కాలము నాటి దాసుగారి వయసు పైలాపచ్చీసు ([illegible]–25 సం॥లు – క్రీ.శ. 1888) – పిన్న వయసునందే హృదయ పరిపాకము గల పెద్ద రచన చేసిరి.

ఇది స్వతంత్ర రచన. చిక్కని తెలుగు పలుకుబడిని చక్కని వచనము చేసిన రచన. తగిన మోతాదులో సంభవ్యసుందరములు, స్వకపోలకల్పితములునైన మనోజ్ఞవర్ణనలకు తావలమైన రచన. బాహిరమైన రచనయు, ఆంతరమైన భావనయు, అకృతకము, సవిలాసమునై సరళతయే సౌష్ఠవముగా నెగడిన బహిరంతర బంధురకృతి యిది. దాసుగారు మదరాసు, మైసూరు, హౌరా, హైదరాబాదు మున్నగు మహానగరములందు హరికథాకాలక్షేపములు సేయుచు నడుమ నడుమ బాటసారి పద్యములను బఠించుచు తత్రత్యులైన అన్య భాషీయులకోసం మరలవాని కాంగ్లాను వాదము సేయుచుందు వారు. అందుకొందరి కోరకమేరకు తదుపర పరిపూర్ణమైన ఆంగ్లానువాదమునే వెలయించిరి. వారి జీవిత కాలము నందే బాటసారి పలుతడవలు ముద్రితమై సహృదయులచే బహుధా సంభావింపబడినది, సమీక్షింపబడినది. ఆ సమీక్షలలో, నా సంపాదకత్వమున గుంటూరు రచయితల సహకార సంఘము గతవత్సరము వెలయించిన "శ్రీ ఆదిభట్ల నారాయణదాస సారస్వత నీరాజనము" అను బృహద్గ్రంథమున పొందుపరుపబడిన, డాక్టర్ అమరేంద్ర, శ్రీ క్రొవ్విడి రామం, శ్రీ చెఱువుపల్లి జమదగ్ని శర్మగారల సమీక్షలవి పరిమితియందు లఘువులయ్యు పరిణత ప్రసంగలఘువులు గాన వానిం జూడదగును.

వాల్తేరు
1–8–1976

యస్వీ జోగారావు

# AUTHOR'S

# PREFACE

THE story embodied in this book is an allegory of human life which begins in sheer ignorance and ends in perfect knowledge. In writing this small poetical work my main object had been to present to the Telugu reading public an attempt at something original as to plot, coupled with vividness of natural descriptions told in easy Telugu devoid of all the artificialities of the usual ornate style. This system, I venture to hope, would be acceptable to cultured readers whose tastes have been mellowed by the ever-advancing modern Literature of the West.

I beg to dedicate this humble book to the Hon'ble Rai Bahadur **P. ANANDA CHARLU**, Vidya Vinoda, B. L, C. I. E, F, M. U., one of the best friends of Telugu Literature, as a small token of my ever-lasting gratitude to him.

VIZIANAGARAM,
*1st June 1933*

A. NARAYANDAS,
*Principal,*
*Maharajah's Music College.*

# బాటసారికి గూఢార్థము

బాటసారి మాయాగర్భమున నరక విముక్తుఁడగుచుఁ బూర్వజన్మ వాసనాజనితకర్మఫలమునఁ బొడఁగినయాత్ముఁడు, దారసుతులు విద్యావివేకములు, మహాటవి సంసారము, ఓడన్నఁబిల్చిన కొండ పాపము, సూదికొండ ప్రకృతి, నరనారాయణసవిడిపక్కణసీమలు జాగ్రత్స్వప్నసుషుప్తులు, ఏడంతరవు లేడుగంగు లిరువదెనిమిది గదులుగల యొంటికంబము మేడ సప్తధాతువులు సప్తోపాయములు, అరిషడ్వర్గములు, పంచకోశములు, నాల్గు పురుషార్థములు, త్రిగుణవికారములు, ప్రవృత్తినివృత్తులు, బ్రహ్మపదవి, కంబముపాధి, రాజదంపతులు జ్ఞానవైరాగ్యములు, చెలికత్తె లష్టాంగములు, తొలిరాజధాని యైహికము, రెండవ రాజధాని యాముష్మికము, గంటకంబము కర్మణము, వ్రాఁత శాస్త్రము, నూత్న వధూవరులు భక్తిశ్రద్ధలు, వలపుజాబుపనిషత్తు, బాటసారికి స్వదార సుత పునస్సమావేశము కైవల్యప్రాప్తి, గుఱ్ఱము బుద్ధి, బాకుఁ తుపాకి బల్లెమీఁటెలు సాధనచతుష్టయసంపత్తులు, పులిపందులు రాగద్వేషములు. జాగిలములు వ్రతములు, ఆసవము దీక్ష. దాది సంప్రదాయము, గడియారమాయువు. ఉంగరము ప్రత్యభిజ్ఞానము, వానదేవతా ప్రసాదము, మామ గురుఁడు, బావ సఖుఁడు, విభ్రాన్తుఁడై బద్ధుఁడగుచుఁ బ్రబుద్ధుఁడై ముక్తుఁ డగుచుంట యాత్మునిసహజ క్రీడలని బాటసారికథ నంతకును వేదాంతపరముగా నర్థమిట్లూహ్యము. ఈ బాటసారికథ స్వకల్పితముగాని యింకొక భాషాకావ్యమున కనువాద మెంతమాత్రము గాదు. ఇదిగాక తత్సమ తద్భవము లచ్చ తెలుఁగు వివరింప నలవికాని పదార్థ ప్రకటనమునకు మాత్రమే యించుమించుగాఁ గూర్చఁబడినవి. మొత్తముపైఁ దత్సమతద్భవము లడ్డదిడ్డముగాఁ దఱుచు పద్యకావ్యముల గానిపింపని తేటతెలుఁగునాటు పలుకుబళ్లు ప్రచురముగా వాడుదు రుభయ భాషల సమ్మతిపడు శాస్త్రపరులు సరిపోలింపఁ జూడఁదగదు. ఈ బాటసారిక్షేత్ర యాడుచుఁ బాడుచు దెలుఁగు వారలకు నే వినిపింప మొదలిడినప్పుడు నాయీడిరు వదినాలు గేండ్లు.

# బాటసారి

ఉ॥ ఒక్కమహానుభావుఁడు మ - హోదధియానము సేసి ముప్పఁదౌ।
దక్కఁ దొలంగిపోవ నిజ - దారసుతార్థము నై నుదేశికి।
నెక్కణఁ జీకులన్నిదకి - వారలు సుస్థితిఁ బొందఁగాంచి తా
నిక్కెను బాటసారియయి - యిక్కడ జేర యశోవిహారియై॥ 1

ఉ॥ ఎచ్చటినుంటి నేనిచటి - కెట్టులవచ్చితిఁ గన్నతల్లియు।
న్నచ్చినఁ గానరాదిదియు - నిక్కము రేమిది స్వప్నమోఁ తనా।
ముచ్చటలైనఁ బడుఁగ - టా తెలిసెన్మది దిట్టచేతఁ బై।
వచ్చిన నీటితాఁకుపడిఁ - బ్రాఁకుచు నెట్టన నొడ్డుచేరితిన్॥ 2

ఆ॥ చిన్నికొడుకుతోడఁ - జెలియ యేమయ్యెనో।
కొండతగిలి యోడ - కొట్టఁబడిన।
తెన్నుతోఁచకుండెఁ - దెలిపిని దిటుమబ్బు
గ్రమ్మ రేయిమిగులు - గానరాదు॥ 3

ఆ॥ ఇట్లు బాటసారి - యెంతయు దిగులంది।
కడువివేకశాలి - గానఁగొంత।
ప్రెప్పిజెల్లి ప్రేమ - బ్రెంచలేక విరాళి।
చెంది మద్దరాలి - పొందుతలఁచి॥ 4

ఉ॥ పాపపు దైవ మెంతపౌర - పాటొనరించెను నన్నిగొప్ప న।
య్యో సికవాణి యోవికసి - తోత్పలలోచన నిన్ను బాసి యె।
ట్లోపుదు జాముక్రింద మన-ముంటిమి ముచ్చటలాడుకొంచు నా।
హా పరిపూర్ణ చంద్రవద - నా మనకింక ఋణంబు చెల్లెనా?॥

ఆ॥ అనుచు సొమ్మసిల్లి - యతఁడెట్టకేలకు ।
దిమ్మదీఱ డెంద - ముమ్మలింప॥
అలసినట్టి యంగ - ములఁ గూడఁగొని లేచి ।
నిలిచి నాల్గుదెసలు - కలయఁజూచి ॥ 6

క॥ కానీ దైవమ యిక్కడ ।
కా నను దెచ్చితివి యెట్లు - లో నీమీఁదన్ ।
పూని సయిరింతు నదుగోఁ ।
బైనెగడుచు తూర్పు - తెల్లవాఱుచునుండెన్ । 7

చ॥ అనుచతఁడంతఁగాంచెఁ జటు - లానిలసంచల దూర్మిమాలికా ।
ఘనవికటధ్వని ప్రబల - కబ్ధిసముత్ప్లవమాన రమ్య నూ ।
తన రవిబింబ మొక్కదెసఁ - దక్కినచక్కులఁ బిక్కటిల్లియు ।
క్కన నడుమున్న దన్నొక - కొండనుదండనుగాంచి వెండియున్॥

గీ॥ తోడరి యక్కొండనడుమ నె - క్కడనో తొల్చ ।
కొనుచు వడిసైఁచలేక హో - రునఁబిఱుంది ।
కీడ్గిలన్నదుకొండల - నీడ్చుకొనుచు ।
నేపుమైఁద్రుళ్లిపడు సెల - యేఱుఁగనియె ॥ 9

గీ॥ కాంచి యతఁడట్టె క్రొత్తలో - కంబునందు ॥
నున్న తీరున నచ్చెరు - వొంది వేఱు ।
వంకఁ బోలేక యెద్దియు - న్యాలుపోక ।
తెంపుతోఁ దుదకాయేటి - తెన్నువట్టె ॥ 10

సీ॥ ఆయేటి కిరువంక - లందేటవాలుగ -
మెట్లమర్చినయట్లు - మిట్టనేలయయ్యఁ ।
బడినమామిళ్ళు - పనసలు నిమ్మలు -
నేరేళ్ళు మఱివింత - తీరుచెట్లు ।

లేఁతనేఁత గాలితో - సింధువార పంకిల -
కర్పూరంపుబనంటులు - కమ్మతావి।
వెదచల్లు గొజ్జంగి - పొదరిండ్లు నందంద -
జిన్నిపూఁదేనియ - జిల్కు - చోట్ల।

కన్నులకు వింతపండువు - గాఁగ నడచెఁ॥
చూచుచీశ్వరసృష్టికిఁ - జోద్యపడుచు।
కొండ నగమెక్కి - నెమ్మది - గొనఁదలంచె!
కూరుచుండెను సంపంగి - గున్నక్రింద॥ 11

సీ॥ నెమరువేయుచు లేళ్ళు - పొదల నీడ లోఁ -
బొదలలో నెమళ్లు - కుదురుకొనియె॥
లోఁతుమడుంగుల - పిట్టాడె నేస్తులు -
పందులు బురదలఁ - బాదుకొనియె।
కొమ్మలపైఁ జేరుకొనియెఁ - గోఁతులు పుల్గు -
లన్నియుఁదోఁటల - నణఁగఁబొచ్చె।
లోవలఁబడి పులు - లావులింతలుతీసె -
నొండులలోఁ బాము - లూపుఁ లుచ్చె।

అడవిసందడితగ్గె న - ల్కడలయందుఁ!
జెలఁగి పొగచిమ్ముకొంచు కా - చిచ్చుహెచ్చె!
రెండుజాముల వేసవి - మండిపడుచుఁ।
గొండబీఁటలు వాఱఁగ - నెండకాఁచె॥ 12

క॥ ఆయెండ తాఁకు వడియున్।
హాయిగఁ జలినీరుచల్లు - నాయేటిదరిన్।
రేయివడుదాఁక నిద్దుర।
వోయి యతఁడు షోలుకొంచెఁ - బొలుపుగనంతన్॥ 13

గీ॥ కడలినవ్వుచుఁ బొంగి సందడు లొనర్చెఁ।
గప్పురపు దివ్వెవలెఁ జంద్రుఁడు - డొప్పమీఱె।
గొండయంతయు మెండుగ - వెండివాఱెఁ।
బండువెన్నెల కన్నుల - పండువయ్యె॥ 14

ఉ॥ అంత నతండు కన్నులకు - హాయిగ వెన్నెల గాయఁగాంచి తా।
నెంతయు సంతసించి పర - మేశునిపైఁ దనభారముంచి ని।
శ్చింతఁ జనంగ నెంచి తటు - చెంగట న్వరికించి దారి యొ।
క్కింతయుఁ దప్పిపోక సెల - యేటిదరిన్బడి యేఁగుచుండఁగన్॥ 15

గీ॥ పులుఁగు మూల్గులు బెబ్బులి - బొబ్బరింత।
లడవినందంద నెమ్మది - కడలుగొల్ప।
తడఁబడఁచతండు నడిరేయి - దాఁక నడిచి।
దారికడ్డుగ నొకకొండ - తగులఁజూచి॥ 16

చ॥ ఇదియొక్క సూదికొండ తెఱ-వీయఁక యీసెలయేఱు దీనిలో।
పు దొలిచి వచ్చుచున్నయది - పోవఁగ నాకిటమీఁద దారియె।
య్యదిచటఁ బ్రొద్దుదూఱువఱ-కాఁగెద నంచొక చాపరాయి వె।
న్గదియఁగ మోపి మింటిదెస - గన్గొనుచు న్దలపోసె నిట్టులన్॥ 17

గీ॥ వెల్లబాఱిన జాబిల్లి - వేగుఁజుక్క।
యును దివంబున వెలయుచు - నున్నయట్లు।
చిన్నికొమరునితో ముద్దు - చెలియ తేలు।
చుండెఁగాబోలు మున్నీట - నిందుదొఱఁగి॥ 18

ఉ॥ ఎక్కడి నావయాత్ర లభి - యించె నహా మనపాల దిక్కులే।
కక్కట నిన్ను బాసి చెలి - యీ యిటులొంటిగనుంట వ్రాసెనే।
మ్రుక్కడి దయ్య మింతపని - పుట్టునఁటంచు నెఱుంగనైతినే।
చక్కని నిన్నువంటి సతి - జన్మశతంబులనైనఁ గల్గునే॥ 19

క॥ అని బిట్టు సొమ్మసిలి నె।
ట్టనఁ దెల్విన్బొంది యంత - ట నైగుఱు పూ।
సినలాగు ప్రొద్దుపొడుమఁగఁ।
గనుఁగవ సెరొత్తుకొంచుఁ గనుఁ - గొని పిలుచన్॥ 20

గీ॥ ఔర గారడిసూర్యుండ - యబ్బరంబు।
కద బ్రతుకువలె నీకర కౌశలంబు;
అల్పభౌమంబులన్జూపి - యధికదివ్య।
ములను గన్పట్టనీయక - మోసవుచ్చు।

క॥ అనియిట్లు బ్రతుకుపై రోఁ।
తను బట్టి యసూయవుట్టఁ దనకత్తుల ని।
చ్చిన లోకబాంధవుం డన।
క నిష్ఠురములాడి యతఁడు - గమనోన్ముఖుఁడై॥ 22

క॥ పరికించి కొండయావల।
కరిగెడు నొకలోయదారి - నారసి యందున్।
జొరఁబడుచు నెట్టకేలకుఁ।
జెరువొక్కటిగాంచి దాని - చెలువున్బొగడెన్॥ 23

సీ॥ చుట్టున గట్టులు - పెట్టినట్టులు -
బలు కొండల నెవండు - నిలిపినాఁడు।
నీటిమట్టముదాఁక - నాటిన ట్టుల -
వృక్షపఙ్క్తి నెవండు - పెంచినాఁడు।
కనుచూపు దూరంబు - గాఁ జదరముగ నెం -
తయు లోఁతుగ నెవండు - త్రవ్వినాఁడు।
పలువన్నియల తామ - రలు కలువలు పర్వఁ -
బూల నారెవ్వఁడు - పోసినాఁడు।

సృష్టివైచిత్ర్య మహహా యూ - హింపఁ దరము ।
యే మనుష్యులచేఁత కీ - యుంపవచ్చు ।
నేను చూచిన చెలయోటు - దీనిలోనఁ ।
దొడరికాఁబోలు నికొ్కండఁ - దొలిచిపడిరొ ॥ 24

క॥ ఇటులబ్బురపడి యతెఁడా ।
తటాకమున స్నానమాడి - తపసున్నని మా ।
ఋటుకై పొక్కుచు నంజలి ।
పుటమ్ముతో నీరుపట్టి - పొగడఁజొచ్చెన్ ॥ 25

గీ॥ అడలుగొలిపెడు చీఁకటి - కడలినుండి ।
కడపి మముఁగాచు తరణి! నీ - కిదె ద్ర మొక్క ।
అహితములఁ గొట్టి గొప్పమే - ళ్ళాచరించి ।
యేలుచుండెడు మిత్ర! నీ - కిదె జోహారు ॥ 26

క॥ అనుచర్ఘ్య మొసఁగి యొడ్డుపైఁ ।
దినఁదగు దుంపలఁ గొన్ని - తీసి నమలి తా।
యని నీరుఁ ద్రాగి బలుకా ।
న్ననీడకు న్నడగి యతఁడు - కూర్చున్నతఱిన్ ॥ 27

చ॥ గిరులదరంగ నొక్కమొఱి - గీఁకరొదల్చెలరేఁగ నంతట ।
ధరణి వడంకునట్టులఁ బ - దంబుల చప్పుడుతోఁచెఁ బిమ్మటన్ ।
గరములఁబట్టి చెట్టుల పె - కల్చుచు వీనులవీచుకొంచు న ?
త్వరముగఁగొండలీనిన వి - ధంబున నేన్గులు చెర్వుచేరఁగన్ ॥ 28

గీ॥ తమ్ముమాలిన ధర్త్రంబు - తగనెలంచుఁ।
దలల నలరించు లెమ మొద - ళులను గావఁ।
బూని చాచిన నీడల - ముసుఁచుకొనియొ ।
బాదపంబులు నడిమింట - శానఁజొప్పె ॥ 29

క॥ అబ్బురము నెఱపు వెనఁగొన।
గొబ్బున నతఁడొక్క మఱ్ఱి - కొనకెక్కెను జె।
ప్పన్బోఁక నేనుఁగు గదుపులు।
గుబ్బున నిటు సెప్పితిరప్పు - కొని చెలువారన్॥ 30

ఉ॥ కొమ్ములఁ జొచ్చి తెమ్మెరలకున్ - గ్రమ్ముచుఁ గొన్ని జలమ్ము పీల్చి పైఁ।
జిమ్మను కొన్ని తామరలు - చెన్నలువ ల్పాలించుఁ గొన్ని తోఁ।
డమ్ముల నెట్టివిధాఁ జెను డ - బాలువ మోమునుగొన్ని పట్టపం।
తమ్ములనేఁదుఁ గొన్ని మెయి - తాఁకులఁ జొక్కనుగొన్ని యేనుఁగుల్.

గీ॥ కర్తియునాథమ్ము లిట్టులఁ - జలవికేళిఁ।
జెరువులోపలఁ జెరలాడి - పరువులిడుచు।
మూరుకొను చెదరేగుచుఁ - బోరు చునికి।
మూలలకుఁ జేరెఁ బడనుటఁ - బ్రొద్దుజారె॥ 32

ఆ॥ అంతనలకుఁ జెట్టు - నందుండె నప్పుడు।
నాతఁడొక్క యున్న - తాలయంబు।
డెందమలరఁగాంచి - క్రిందికి దిగి మెట్టి।
పూవుఁదోఁటనుండి - పోవుచుండి॥ 33

సీ॥ ఏవైపుజూచిన - నా వైపునె కొమ్మ -
తావులీనెడు వింత - పూవుఁబొదలు॥
నేవంకఁగనుఁగొన్న - నావంకనే ఫలి -
యించు నానావిధ - వృక్షపఙ్క్తు।
లే దిక్కుఁబరికింప - నా దిక్కునను సన్న -
తము నీరుచల్లు య - న్త్రములు మరియు॥
నే తట్టుఁగాంచిన - నా తట్టునను తీర్చి -
కట్టినమణిమయ - కుట్టిమమ్ము!

లమ్ముఖ తానఁపములు పెన - యన్గ నతండు !
గనుచుఁ గలయందు విహరించు - కరణిఁ జనుచు !
ఒంటిపాటునకై వగ - పొంది యంత!
లోనఁ బన చలిఁబలించి యి - ట్లు పలవించె॥

సీ॥ పించెయంబుల విప్పి - పెండ్లియాటల రొప్పి -
యాడు నట్టువపిట్ట - జోడుఁజూచి ।
తనమిటారికిడంబు - తలిరుటాకువిడెంబు -
వాడుకోయిలమిన్న - దాడిఁ జూచి॥
పడఁతితోడుత నచ్చు - పండు గుజురు ముచ్చు -
టోడుచుఁ దినుచిల్క - ప్రోడఁజూచి ।
కమ్మ తేనెల మెక్కి - కొమ్మ కౌఁగిటఁజొక్కి -
పాడు లేఁ దుమ్మెద - కోడెఁజూచి ॥

అంత గంతుల హెచ్చి ర - వంత నొచ్చి ॥
నేర్పరియనుచు మెచ్చి ని - ట్టూర్పువుచ్చి ॥
బయలు కౌఁగిళులకుఁ జొచ్చి - హొయలు విచ్చి ॥
నచ్చి పొగులుచునుంటిఁ జా - న యిటువచ్చి 35

గీ॥ ఇన్నిసోద్దెముల జ్జూచి - యోఁగుచుంటి ।
మనసునకు నిచ్చతగులదు - మఱి యదేమొ ।
కాని తలఁపున మెలఁగు - చక్కని వెలంది ॥
బిడ్డలన్బాసి యుంట కీ - యడ్డు లేమొ ॥ 36

గీ॥ అనుచు వలవంతఁదూలుచు - నతఁడు రేయి ।
వడినవేళకు నాదివ్య - భవనమునకు ।
వచ్చి యాలోనికి జ్జొచ్చి - యచ్చెరువుగ ।
నచటి వింతలుగని యిటు - లబ్రపడియె॥ 37

సీ॥ కమలాకృతియుఁ జుట్టు - కై వార మరకోసు -
గలిగి యెడంతస్థ-ములఁ జెలంగి।
మొదటిదా నంకణమున - కేను రెండు నా-
పయి దాని కాతిట్లు - వరుసతోడ।
నొక్కొ-క్క-టియె తగ్గి - యుండె గదుల లెక్క- -
తనరు నంతరవు నం - తరువు క్రింద।
నొక్కొ-క్క బలుకంబ - మూఁతముగా నిలు -
వున కొండువన్నియ - పొల్పుమీఱు।

ధాన్యరాశులకుఁ దొలియం - తస్తు నీటి।
యంత్రముల కవ్వలిదియు మూఁ - డవది వంట।
కావలది యారగింపుల - కై దవయది।
సభకు నా పైది శయ్యా క-ర్చనకుఁదుదది॥ 38

శా॥ ఓరా యేమి మహాద్భుతంబిది నిజం-బా? చిత్తవిభ్రాన్తియా?
యేకే యెవ్వరు గానరారిచట నూ-హింపన్న [illegible]ంబు కా।
దే రాజ్యంబుననంటినో యెవరిదో-యీ సౌధరాజంబు నా।
నారత్నాంచితమై తనుంబుడిపి యా-నందంబుగావించెడిన్॥ 39

గీ॥ అన్నియంతస్తులందు న - నతుకు లేక।
వెలయు రతనాలు బలుకంబు - ములుగ దూల।
ములుగ గోడలుగాఁ దిన్నె - యలుగ బళిర।
యిట్టి వింతలు చూతెయునెం - దేనిఁగలవె॥ 40

క॥ ఎచ్చోటనుండి చూచిన।
నచ్చెరువుగ మేడయెల్ల - నగపడెడుఁగదా।
యచ్చపురతనంబగుటం।
బెచ్చుగ నిదియిట్లు మాఱు - మెఱయుచునుండెన్॥ 41

క॥ అప్పురా 'కిన్నెరదోర్భగో' ।
భవిష్యత్తి య సన్గ నిచట - స్పష్టంబయ్యెన్।
దివిజేశ్వరునకయిన నీ।
భవనోన్నతిఁ బొందనెట్లు - ప్రాప్తంబౌనో॥ 42

మ॥ నరులా? కానిమేష భావమిచట-న్గాన్పించుట న్వేల్పులా।
దురు నన్నెవ్వరు పల్కరించ రిది యెందో మాయకాఁబోలుబా।
వురె యిచ్చోఁబను లెల్లఁ జేయుటకుఁగీ - ల్బొమ్మలుగ్గడం గెన్బొరి।
బొరిఁ గాలోచితరాగ తాలముల స-మ్మోదంబు కావించుచున్॥ 43

గీ॥ అనుచుఁ దుదిమిద్దెపైనుండి-యాఁతఁడు మఱి।
యాఁడుబొమ్మలవింతలు - నరయుచుండ।
గొంతలోపల గంట కం - గుమని మ్రోఁగె।
వెంటనే మేడలో వింత - వెలుఁగు తోఁచె॥ 44

గీ॥ చుట్టు చెలువలు గొలువఁగ సొంపుతోడఁ।
జెలఁగు తనముద్దుకోమలి - చెట్టఁబట్టి।
చుక్కలందున రోహిణి - ప్రక్కనొప్ప।
చందురునివలె నొకపాదు - సాహి తోఁచె॥ 45

క॥ అద్దివ్యపురుషుఁడత్తఱి।
సుద్దినలకింబులాడి - బోటాలుకొల్వన్।
ముద్దియచేతినొని తంబు।
మిద్దెకుఁజని వేల్పుభక్తి - మించి నుతించెన్॥ 46

ఉ॥ "కారణకారణాఖిల జ-గత్పరిపాలక విశ్వరూప సం।
సార విదూర ఘోరకలు - షఘ్న దయాంబుధి సర్వజీవనా।
ధార యశోవిహారి విబు-ధస్తవనీయ చరిత్ర భక్తను।
న్దారనమోఽస్తుతే" యనుచుఁ-దత్పరుఁడై యతఁడంతదిగ్గునన్॥ 47

గీ॥ పలుకులెవ్వియు లేక క్రమా - న్వడిసినవాని।
నార్తిమూర్తి భవించిన - యట్టులున్న।
దిస్సమొలవాని మిక్కిలి - డస్సియున్న।
బాటసారిని గన్గొని - పలికెనిట్లు॥ 48

మత్తకోకిల॥ ఔర యెవ్వడవీవు నివ్వెర-నంద కెంతయు మిద్దె నే।
తీరున న్జొరఁగల్గినాఁడవు-డిగ్గున న్నమముఁ జూచి కే।
న్నీరు సించెద వేల నిన్నన - నెమ్మి ప్రుట్టెను మాకు నీ।
యూరు పేరు విసన్గ వేడుకి-లూరుచున్నవి తెల్పుమా॥ 49

క॥ అని దువ్వలువ నొసఁగిన।
న్గొని మొలపై బిగియఁజుట్టు - కొని లేచి యతం।
డనె నా యేలికతోఁ గ।
న్గొ నలందున వేడినీరు - గొబ్బన జాఱన్॥ 50

మ॥ అనఘా! యేమని తెల్పువాఁడ నిసుఁగ-న్నాకస్గగన్నయం।
తనె దారాత్మజులున్న చోటు వెదుక-న్గాఁబోయి శోకింబు నే।
మ్మన మాశెన్గొనసాగె నంగములకు-న్మార్గక్లేశంబు న్దవ్వు।
య్యెను సుస్వప్నము నిక్క-మానటుల నెం-తే ఘస్రాటన్బంధెతిన్॥

క॥ మున్నీటి నావ ముస్నఁగ।
జిన్ని కొడుకుతోడ ముద్దు - చెలియ తొలంగ।
న్గన్నీటఁ గొండదడువుచు।
నెన్నోయిక్కట్ల దాఁటి యే - నిటులుంటిన్॥ 52

గీ॥ అనుచు నిట్టూర్పు విగుడింప - నతఁడు మిగుల।
జాలిపడి బాటసారి కె - న్గేలుపట్టి।
తండ్రి నీవలె నీవారు - తప్పిబ్రతికి।
రేమొ సైరించు మందు మే - లెనయవచ్చు॥ 53

క॥ తెలివిన్గొని కడచినయది।
కలవరెఁదలపోసి పోయిఁ - గనుమని మఱవు।
న్గొలిపించు నింతవ్రూఁదే।
నెలఁజొక్కన్జేసి యాత - నిన్దోడ్కొనుచున్॥ 54

గీ॥ కుడుచుమిద్దియు కా దొర - గొబ్బునఁజని।
చేడెలస్గాడె ముచ్చట - లాడుకొంచు।
అకటునన్మించె పలుచవు - లారగించి।
యాటపాటల వెన్నెల - బైటనుండ॥ 55

సీ॥ సన్నపుమెలుఁగుతోఁ - గిన్నెరజతఁజేసి -
జేఁకుపొగడఁబాటఁ - బాడునొకతె॥
యడిగెఁ జందురుఁడు నా - కందె చూడుఁడియని -
యేలికమోము ము - ద్దిడునొకర్తె
చెల్లికే వెన్నెల - చీరెగట్టితినని -
తొడవులూడిచి నవ్వఁ - దొడఁగునొక్కర్తె।
యింఁతలో నాకెవ్వ - రెనయని నున్నని -
రతిసంపు డిన్నపైఁ - బ్రాఁకునొక్కర్తు।

కోయిల వెక్కిరించుచు - న్గూయునొకతి।
యెద్దియో తలపోయుచు - నేడ్చునొకతి।
యేమియల్లరియని కనఁ - బ్రాముఁనొకతి।
సోలియాడెడు నొక్కతె - చొక్కునొకతి॥ 56

ఉ॥ చల్లని రేయి తెమ్మెరలు - చక్కిలిగింతలు వెట్ట వెన్నెల।
ల్చెల్లఁగ నవ్వ నెచ్చెలియ - చక్కనిమోము మగండు నిండు జా।
బిల్లిగనెంచి సందియము - వీడఁగముద్దిడి యందు నిక్కవం।
బెల్ల నెఱింగియు న్దమి నొ - కింత పరాకున నంటు మచ్చికన్॥

గీ॥ ఒకసారి తెలియఁగక వేడ్కల – నోలలాడు।
ఆరివలెఁ దానుగూడఁ దా – ర్మారుపడుచు।
కలఁపులోనున్న చెలియ ద – వ్వులఁ జెలంగు।
పగిదిఁ బొరపాటుతోఁ 'దడఁ – బాటుచెందె॥ 58

శా॥ ఏమే యెట్టులవచ్చినావు పసివాఁ – డెచ్చోటనున్నాఁ డహో।
స్వామీ ప్రాణము మళ్ళిచేరినటుల – న్వచ్చెన్గదా చెప్పు య
న్నామోదంబునఁ గౌఁగిలించుటకు డా – యు న్దల్లితో నాసవం
బీ మోసంబొనరించెఁగాని చెలియే – కీ యచ్చు సిగ్గొందినన్॥ 59

క॥ కని యుండఁజొక్క మొగిఁ బ
క్కున నొండొరుఁగాంచి నవ్వు – కొనిరంతటఁ మిం।
టఁ గణఁగసాగెన్జుక్కలు।
వెనువెంట న్జందమామ – వెలవెలఁ బారెన్॥ 60

సీ॥ ఒంటిపాటునఁ బొక్కి – యురువయి కెంపెక్కి –
విన్నుతూర్పునఁదూఱె – వేగుఁజుక్క।
తెక్కలు జాడించి – ముక్కునుగోడించి –
కొక్కొరోకోయని – కూసెఁగోడి।
నీటితావులఁదాటి – తోఁటల గడితేటి ..
మోడలు చల్లనసేయు – చుండెగాలి।
యెడుజాములపద్దు – గాఁదోఁచునిఁకఁబ్రొద్దు –
పొడమెడునని చాట – దొడఁగె గంట।

పట్టులెడఁబాసి పిట్టలు – బయటఁబాఱెఁ।
దలలు తిక్కించి మొక్కలు – చెలువుమీఱె।
బలిమితోఁడుత నిద్దుర – బరువుజాఱె।
డెబ్బున న్వేసవి న్రేయి – తెల్లవాఱె॥ 61

సీ॥ అంతటఁ దనయింతిఁ బాలకీ - యందునఁ దోర।
చెలులు గొలువంగ నగరునఁ - జేరఁబనిచి।
యుదిరనాకె పిల్వవచ్చిన - యడవి వాండ్ర।
నగపఱచి బాటసారితో - ననియెనిట్లు॥ 62

శా॥ ఏంటే వేఁటకుఁ బిల్వవచ్చితిరి పు డేఁ-గన్బోలు వే రమ్ము వె।
న్నంటంగ్గఱమున్ నెక్కి- యించోక పట్టాజస్నాపి పేకిఁ జెట్టఁగే।
ద్దంటన్బట్టులు సేర్పి మైయుఱువుల-నట్టంబుగావించి బ।
ల్లంబుల్ జాగిలముల్గడంగి యుర్కే-వల్గాచి యేతెంచఁగన్॥ 63

గీ॥ తానునొక్కవింత - తరబడిగుఱ్ఱంబు।
పైసెయుఱంగలించి - బయలుదేఱి।
నడియులోన నొక్క - కాఱడవికిఁ జేరి॥
బాటసారితోడఁ - బలికెనిట్లు॥ 64

మ॥ చెలికాడా యదె కొమ్మ పందిబురద-న్జిట్టాడి యీవైపు పే।
రలుకన్ద్రొప్పువలె నడంగెడు రవం-తైన న్దిగుల్బొంద క।
వ్వలచే యీఁటెయఁబట్టుమించుదనవా-ర్వంబున్వడిన్దాఁటి యాఁ
దలపై దాఁటఁగఁజేసి వెంబడిఁబిఱుం-దన్బల్లెమున్గుచ్చెనన్॥ 65

క॥ మెడద్రిప్పలేక బల్లెము।
తొడలోనిమురుకొను చదియుఁ - దునియలు చేయన్।
వడి నీఁడెుఁ గ్రుచ్చి దాని।
న్బడవైచె న్బాటసారి - ప్రభు వౌననఁగన్॥ 66

ఆ॥ అంతలోనొకండ - హా పాదుసా కోలు।
ఫులియదిగోఁ గనుగొంఱ - పోతునొడఁ।
గఱచి వాకలోనఁ - బఱచుచున్నదియని।
విన్నవింప జోడు - వేడ్కమీఱ॥ 67

మ॥ బళిరా తేఁచులు జాగిలంబు లుసికొ - ల్పన్జేసి పోనీకుఁడా।
పులినంచు న్జెలికానితో మిగులఁ ద - న్పన్బొంది బాఁకుల్తుపా।
కులు చేఁబట్టి బిరానఁబోయి యచట - నొంకేమియు న్లేక క।
న్నులనిప్పల్గురియించు బెబ్బులియెద - న్గాయన్గగుండేసివన్॥ 68

క॥ వేటువడియుఁ బొగచాటున।
మీటినటుల బాటసారి - మెయిదాఁటన్నే।
రీఁటె పులినోట నాటుచు॥
మాటునతఁడు తన్ను మేటి - మాటికిమెచ్చన్॥ 69

ఆ॥ ఇట్లు వేఁటనెఆపి - యేపారుబడలిక।
లడపఁబానకంబు - లాని గుజ్జు।
ములను మార్చి యొక్క - ప్రోలున కరుగుచు।
బాటసారికిట్లు - పలికి తేఁడు॥ 70

క॥ ఓయన్న యింతవాడవ।
నీయోర్పున్నావు తెంపు - నేర్పున్గంటిన్।
నీయడిగినదెల్ల నిడెద,
హాయిగ నాయొద్దనుండు - మా యిఁకమీఁదన్॥ 71

క॥ ఎనిమిది యామడలు వెడలు।
పును మఱియంత కిరురెట్లు - పొడవున నీ నే।
స్తుని పట్టమెట్టులుండెనో॥
కనుమా నలుకడలఁగడలి - గాచుచునుండన్॥ 72

గీ॥ దొడ్డకొలనుండె నికొ్కండ - తూర్పునందు।
నదియు నీకంటఁబడవచ్చు - ననుకొనియెద।
అందులోఁబుట్టి పట్నము - నంతఁజుట్టి।
మించి యాపెద్ద యేఱు పం - డించుచుండు॥ 73

క॥ నిన్ను మనమునన్ మిద్దియు।
యెన్నఁడొకొండఁ దొలిచి - యెవరొనరిచిరో।
యెన్నజ్ఞాలము మే యుది।
యెన్నెన్నో తరముఁబడి - నేలుచునైనన్॥ 74

గీ॥ ఇంకఁబల్లంబుచేరితి - మింటకు నాలు।
గామడల మేర యసకోట యలరుచుండు।
గడియలోఁగాల్వపైఁ బోగ - పడవమీఁద।
నేగుదుము రమ్ము వడిగఁ - బ్రొద్దెక్కకుండ॥ 75

ఆ॥ అనుచుఁదన్నుఁగూర్చి - తనపట్టముగుటించి॥
బాటసారితోడఁ - దేటపఱచి।
యతనిఁదోడుకొనుచు - నాదొరయేగు నా।
యేటికాల్వసుఁ గుడి - యెడములందు॥ 76

లయగ్రాహి॥ నింగికిఁజెలంగి తుద - లంగలిసి పందిరి వ -
లెం గడగి నీడల నొ - సంగుబలుపోఁకల్
సంగడినెసంగి నల - వంగముల కొమ్మలఁబె -
నంగి కొనసాగు విడె - ముం గొలువునాకుల్।
రంగుమెయిఁ బండుగొల - లం గలిగి నిచ్చెనలఁ -
వంగినయనంటుల బె - డంగయిన మోకల్।
ముంగలఁ బొసంగఁజలు - వం గొనుచునంటు లెన -
యంగఁ బరపౌ పలు తె - ఱంగులగు మ్రాఁకుల్॥ 77

చ॥ చెలువుగఁ గాచు వేర్పనస - చెన్నఁగి కొబ్బరిబార్లు రేవుల।
న్బొలువుగ మేటియుయ్యెలల - పోలికనూడలడించి మించు మ।
ఱ్ఱులు దమయున్కి చెప్పఁగ మ - ఱుంగగు వాడలు నూళ్లు పల్లెలు।
న్వలసలు చావడుల్మఠియుఁ - బచ్చనిపైరులతోఁ బొలంబులున్॥

ఆ॥ కనుచుఁబడవకాల్వ - కట్టలోఁదూఱి!
మబ్బులందు డాఁగి - మఱల మఱలఁ
దోఁచు ప్రొద్దుపగిదిఁ - దొడరఁగ నివ్వాఱి!
బట్టువారికెల్లఁ - బసిఁడినిడుచు॥ 79

చ॥ చనిచని మన్నెకాఁడు తన - సంగడికానినిజూచి నెయ్యుఁడా!
కనుమదె పెద్దయేఅడవి - కైవడి నోడలు మిన్నుముట్టుచుం!
డ నెటుల నైదుకోసుల వె - డల్పు[illegible] వాఱుచుం!
డెనో యెటులన్నిరంగులు వ-డి న్మనొ[illegible] మ్రోఁగుచుండెనో॥

ఆ॥ అనుచుఁ జెప్పుచుండు - నంతలోఁ బెనుచోఱ!
వలెఁ దమ పొగపడవ - పట్నము దరి!
గోనఁగ నాల్గుజోళ్ళ - గుఱ్ఱములూన్చిన!
బండిమీఁద వారు - బయలుదేఱి॥ 81

సీ॥ ఆమడచదరమై - యంతట నేటి సె -
రుబికించు పెన్మర - లోప[illegible]పాఱఁ!
పెద్దమేడలు కల్గి - విరివియై దిద్దిన -
యట్టు తిన్ననివాడ - లం[illegible]ార!
మిన్ను గప్పుచుఁ బొగ - మేటిమబ్బులవలెఁ -
జెదరియంగళ్ళపైఁ - జెలఁగుచుండు!
సందువెట్టఁగనీక - యందఱున్నాజాడ
కడపలరాకపో - కలను సలుప!

బిచ్చగాండ్రును వెలయాండ్రు - పేరునకును
న న్గలుగకే వెలయుచుండు - నగరునందుఁ!
దనరువింతలు పేర్వేరఁ - దన సకునకుఁ!
జూపు చా దొరయేగెడు - చూపునందు॥ 82

చ॥ తెరువునొకింత లేక చను - దెంచెడు మూఁకఁ దోలంగఁ బుచ్చు బ-
ల్తురికి వటాక్షమార్గ్ములు త - ళుక్కున వెండకుఁ బొల్పు పన్నల।
న్వరఁగు తుపాకులూనిన సి - పాయి కళమ్ముల జోళ్ళ చప్పుడు।
ల్పొరిఁబొరి బూరతా అవళు - లున్నొను చక్కటిఁ బిక్కటిల్లఁగన్॥

సీ। తడఁబడి కొప్పలు - సడలఁగఁ బయ్యెద -
లెడల మేడలపయి - కెక్కువారు।
కనులారఁ జూచి దీ - వన పాటపాడి దో -
సిళ్ళతోఁ బూవులు - చల్లువారు
పల్నమునందలి - పడఁతులకు న్దండ్రి -
వలెఁ గోకిలిడునంచు - నలరువారు॥
తగవు నొక్కింతయు - న్దప్పనొల్లఁడు నిజ -
ముగ వేలుపితఁడని - మ్రొక్కువారు।

నోము దొరసానిదేయని - నొడువువారు।
సొగసుఁ గాంచి విత్రాసునఁ - జొక్కువారు।
నగుచుఁ వెలువలు గనుచుండ - నాతఁడంత।
తోన మెల్లనఁ దనకోట - లోనికరిగె॥ 84

క॥ ఆకోటకు నల్దట్ల।
ప్రాకారమగడ్తయు న్దొ - ర నసాధ్యములౌ।
ఆకోటలోని మేడలు।
గైకొన్న సొగసులఁ బొగడ - గ నశక్యములౌ॥ 85

ఆ॥ అట్టి నగరిలోన - నరుసువలె న్బాట।
సారి కొల్వఁబడుచు - సంతసంబు।
పడయఁజాలక దొర - కడకొక్కనాఁడేగి।
కనుల నీరునించు - చనియెనిట్లు॥ 86

మ॥ అకటా రోగికి విందొసఁగ్నటు లీ - వందించు భాగ్యంబు రి।
త్తికిఁదా చెల్వెఁబాసి మేటివలవం - తన్గొందు నీ సంగడీ।
నికి రాజోత్తమ యాత్ర బాంధవుఁడనా - న్ప్రాపు పోనాడి నే।
నిఁకెవ్వెందేగుదు నాలుబిడ్డల మఱే - నే తీరునన్గాచెదన్॥ 87

సీ॥ తాను ముందుగ లేచి - తానముగావించి -
పొందమ్మివలె నాకు - మోముచూపు।
విల్లు నీటుగఁజేసి - యెంతయు న్గొంజవు -
లూరు వంటలు కడు - పార మేపు।
నేఁబైకిఁజని మళ్ళి - యే తేర నా యడు -
గులఁబట్టి నిమిరి బ - డలికఁబాపుఁ
నామాట కెన్నఁడై - న జవదాఁటక -
నానేరమెట్టిది - యైననోపు।

కలిమిలేముల నిల్లొక్క - కరణి జరపు।
నన్నిటికి నెక్కుడంచు - మర్యాద నెరపు।
కరము బిదలపైఁగని - కరముపరపు।
నట్టి యిల్లాలిఁ బాసి నే - నెట్టులుందు। 88

క॥ అని తగచు బాటసారి।
న్గని యొకిమీఁదూరడించి - కనికరమున ని।
ట్లనె నన్న యింక నకల।
న్బని లేదొక మేలుమాట - పలికెద నిదుగోన్॥ 89

గీ॥ పట్నముజ్జేరునపుడె నీ - వారికొఱకు।
నరయఁబంపిన బంట్లెల్లఁ - దిరిగివచ్చి।
చల్లగా నీపడఁతియు - న్బిల్లవాఁడు।
బ్రతికినారంచు నిప్పుడే - పలికిరి చుమీ॥ 90

క॥ అని చెప్పిన విని సంపదయు
మును వేడ్కకొను సబ్బరతిబలు - మప్పిరిగొనఁగా
మనమునఁ దడఁబడి యెద్దియు
ననఁజాలక కొంత నిలిచి - యతఁడిట్లనియెన్॥ 91

శా॥ నన్నున్ బెంచిన తల్లి! నాగుణదయుండా! - నాపాలిమేల్వేల్ప వా!
యున్నారా కుశలంబుగా నిరువురున్ బ్రతికి తా - మున్నారు? యెందున్నవా!
ఎన్నండీన్నటికిన్ [illegible] బం - ట్లింకెట్లుల జెప్పి నా
కన్నుల్ నాకొక మాటలోన సెలవి మ్మా యంతయు న్నామ్రొక్కెదన్॥

గీ॥ అనుచుఁ దత్తపవసుముఖు - నతనితోడ
పరుసితులఁ బల్కె విను సంది - యంబువడకు
మనమిటకు రాకమున్నె నీ - మగువవచ్చి
యెద్దియో వ్రాసి చనివట్టు - లెలుకపడియె॥ 93

క॥ అనిచెప్పి యమ్మగండా
తనిఁదోడ్కొని యోడ రేవు - దాపున నింపౌం
దిన గంటకంబమునకు
న్గని యందలి వ్రాఁతనిట్లు - చదువఁదొడంగెన్॥ 94

చక్కొర॥ పెనుగాలి నోడమున్నిటఁ గొంపపై - విడిచెడన్గ
నెనుకొన్నయింకెదో నావయందలి - న్బెనిచి తెచ్చె
ననుఁగట్టుకొన్న యాతండోకండె క - న్పడకయుండె॥
నినుగోల్తుఁ గంబమా వానిఁ గాంచిన - న్వేదకఁబంపు॥ 95

గీ॥ మేటి యిటుచదువఁగ విని - బాటసారి
తాను నొకనూఱుమాఱు ల - ద్దానిఁజదివి
ఆమెగుఱ్తులు చెప్పఁడీ - యని యడిగిన
గొందఱచ్చట నిట్లు పే - ర్కొనఁదొడఁగిరి॥ 96

చ॥ పిఱుఁదులమీఁజె యుంగరపుఁ - జేర్లవలెన్దఱుచొంది జాఱు మే॥
న్నెఅసవరింపఁ బోకమెయి - నిండఁగమాసిన చీరగట్టి పె।
న్నెఅపుసఁ జూచు లేడికఱ-కి న్నలుతట్టులు గాంచుచూర్పులె।
న్నెఅపుచు జల్దిగుల్కెడు - నీయొల పాయపుటింతి కన్నడెన్ ॥97

సీ॥ తెలిమొగలి పువ్వుఁ రేఁత రే - కుల తళ తళ।
గలుగు చెక్కిళ్ళనుండి వా - ల్కనులనీరు॥
వలుదముత్తియములవలెఁ - బడుట నీడు।
చెలువ వలవంత కొఁకవింత - చెలువుదెచ్చె॥ 98

క॥ వినుమిటకు డాకడ వ్వదు।
నెనిమిది యామడలమేర - నెసఁగినపట్టం।
బున కిచటి సరకులన్గొనఁ॥
జనుదెంచిన యోడ నీదు - చానన్దెచ్చెన్॥ 99

సీ॥ నెలపొడుపునాఁడు నీముద్దు - చెలువయిచట।
దాదియొక్కతె చిఱుతనో - దార్చుచుండ।
వంటకంబులఁగొని యిది - వ్రాసిదీనిఁ।
గావుఁడనిమాకుఁ బెక్కురూ - కలిడి చనియె॥ 100

క॥ అని నమ్మకంబు పుట్టిం।
చినఁ గొండ తెఱఁగునఁబొంగి - చెలిపనులఁ గ।
ట్టినమాడ్కిఁదోఁప నొకకొం।
తనిలిచి యాబాటసారి - తలపోసె నటుల్ ॥ 101

ఆ॥ కట్టుకొన్న చెలిమి - కట్టులఁదప్పెనె।
గట్టుకొన్నవాఁడ - నెట్టులైతి।
కట్టరాని మనసు కట్టి - బ్రతికితి ని।
గట్టు కొన్నవాఁడఁ - గనుకఁజెల్లె॥ 102

గీ॥ బోటి బ్రతికినదని నాకుఁ - జేటపడిరా।
గాని నాకున్నిజెఱుఁగద - చ్చాన యకట।
పిట్టవలె నాకు ఱెక్కలుం - వెలయు నేని।
బడఁతిఁ గనకుందునే ఱెప్ప - పాటులోన॥ 103

చ॥ అని తలపోయుచున్నఁగను - నాతని నేలిక బుజ్జగించి యి।
ట్లనెఁ జెలికాఁడ నీదు చెలి-యన్ననుఁ గొందువు సైఁచుమంచు నాఁ।
డనినది నిక్కముద్యోగ మ-దా యిఁకఁ గుందకు నిన్ను నంపుదా।
పున నొకమేలు నీవలనఁ - బొందికగా వలె నమ్మ చెప్పెదన్॥104

గీ॥ ఇట్టులాయరు సాతని - నిట్టపఱిచి।
కోటలోనికిఁ దోడ్కొని - కొంతతడవు।
వేడుకలఁబుచ్చి యవ్వాని - తోడ నొంటి।
నరిగి యొకప్రాప్రుఁదోఁటలో - ననియె నిట్లు॥ 105

క॥ కనఁదగిన వింతశాస్త్రము।
తనంత జతపడినయష్ట - తత్వజ్ఞుఁడు పోఁ।
గునటుల నినుగన్నదియొద।
లనఘా నీహితుఁడు లోన - నలరున్జవిశాస్త్ర॥ 106

గీ॥ అదిగొవచ్చెడుఁ జూడునా - యన్నకొడుకు।
చెలఁగి కోల్పులినాడించు - జెట్టిమిన్న।
తండ్రికెక్కుడుగా నన్ను-దలఁచుచుండు।
నెల్లి చదువులునేర్చు నీ - పిల్లవాఁడు॥ 107

సీ॥ మావంగడముపాడి - నేవినిపించెద -
నన్నదమ్ములు పెద్ద - పిన్నవరుసఁ।
బరఁగియేల్బడిచేయ - వలయును మాయన్న -
యేలి పట్టంబు నా - కిచ్చె నేను।

వీనికినోసఁగెద - వేఁడు నాకొడుకుల -
కిచ్చుఁగాపురపు యి - ల్లొసఁగవలయు।
నిరువదియైదేండ్ల - కేలికైయె పెత్త -
సంబంతదనుక నో - నర్హుఁడగుదు

పిమ్మట న్మన మానాఁడు - విడిసియున్న।
కొండపైకేగి హాయిగా - నుండనొప్ప
పెద్దలేర్పాటుచేసిన - దిద్దుపాట్లు।
తెలిపెదన్వీను మా వేల్పు - కొలువుఁగూర్చి॥ 108

మ॥ కలయందైతేడు వేసుతోఁచెడు జ - గత్తార్యంబులుజ్జిత్త స।
ఇచ్ఛలత న్వాస్తవమందు చందమున నీ - కర్మప్రపంచంబు న।
జ్ఞులకు నిక్కముగాఁ గనప్పడెడుఁ బ్రా - జ్ఞుల్వాస్వర్ణభావంబు ని।
శ్చలమాట న్దమకెన్న వేఱుగన కి - శత్వంబు ప్రాపించుచున్॥

ఆ॥ కొంచుముట్టుకొనరు - కలనైన మావారు।
మేలె కాని కీడు - జోలిపోరు।
కల్ల పెద్దతప్పుగాఁదె - గడన్బుడుఁ।
పరువు నయము మాకు - బ్రతుకుకన్న॥ 110

క॥ మా మతమన్నన్గిట్టని।
మామ యొకండుండె మేన - మామ యితనికిన్।
సీమగువయున్న పట్నం।
బేమరఁ బోకేలునాతఁ - డెక్కుడుదొరయై॥ 111

క॥ ఆతఁడు జగడంబిప్పుడు।
మాతోడ న్బెట్టుకొనియె - మనసుల యొరుసన్॥
మా తెరువులు రెండు నెడం।
బై తిన్నఁగఁ గలియ వద్దు - లైనన్దప్పన్॥ 112

క॥ గుడియను పక్కడివాణముః।
పడుంటి పుట్టింటు - నేలుబడిపట్ల చోర్చ।
నుడి మైలుగించుచుఁ బిల్చి
స్నేహ సహ చ్ఛిప్పలచటి - వారలచేతన్॥ 113

గీ॥ అన్న విని శ్రీ శ్రీ యా - యరుసునకొక।
కొంత్తుంకొక్కెను నామేన - గోడలదియు।
పిండునొక్కొంట పసుచిన్న - నాఁడు కలిసి।
యుండునొండొరులఁ దవిలి - యుండిరిపుడు॥ 114

క॥ అన్నిట నెనఁగ్గొడు।
గన్నా కి చిన్నతనపుట - కట్టడిదయ్యెం।
జెన్నగు జతగూర్చెకునో।
యన్నా యాచారికిమె - యడ్డయ్యెంగదా॥ 115

గీ॥ ఒంటిపాటునఁ గ్రుమ్మరు - చుండు మదవు।
దోర్గవలె నాఁకలి నిదుర - లెఱుఁగఁ డక్క।
టకట యాపీనుకొంటిగ - నరుగఁదలఁచి।
సైఁచకున్నాఁడు నాకేమి - తోఁచకుండె॥ 116

గీ॥ బలము సద్గీత సాహిత్య - వైభవంబు।
చక్కఁదనము స్వతంత్రరా - జ్యంబు లేఁత।
పాయముఃరారు వానిఁ ద - ప్ప మఱియెవనిఁ।
గట్టుకొన నొల్లనంచు నా - కన్నెనిలిచె॥ 117

ఉ॥ ఇన్నియుఁగల్గినట్టి మొరుఁ - డెందున నీతనికన్న లేమి నా।
కన్నియ తా నెఱింగినది - కావునఁ దండ్రికినట్లు చెప్పె నం।
త న్నలు దల్లిరాజుల క - తండది వెల్లడి చేయఁబంచెనో।
యన్న యిఁకైదునాళ్ళుగడు-వైకనిపించెదుఁజుమ్ము పెండ్లికిన్॥

గీ॥ అకట మాయన్న నితని నా - కప్పగించె।
నేను నీకొప్పగించితి - నీకొలంది।
యెఱిఁగి యటుగాన మీర లిద్దఱు గడంగి।
తెరవలన్గాడి బిరబిర - ద్దరలిరండు॥ 119

క॥ మీరే తెంచినతోడనె।
నారాజ్యంబన్నకొడుకు - నకు నిచ్చెద నా।
త్మారాములమై యడవి।
జ్జేరి మనము పిదప ముక్తిఁ - జెందగ వలయున్॥ 120

ఆ॥ అనుచు బాటసారి - కా నేలఱేఁ డన్న।
కొడుకు నప్పగించి - గడుసుబంట్లఁ।
దోడుచేసి యేటి - యోడ రేవువఱకు।
నంపకంబుపెట్టి - యరిగెనంత॥ 121

క॥ కట్టెడలి కదలి మేల్కని।
బెట్టిదముగ నావ్రలించి - పెన్బొగ లెగయన్।
నట్టేటన్బడి పర్వులు।
పెట్టె న్బోడ మిగుల - వేడుకపుట్టన్॥ 122

గీ॥ అప్పుడు బాటసారి - యారాచపట్టితో।
నోడ చిత్తరువుల - తోడ వేడ్క।
నందలేని తనదు - డెందముద్దెలుపుచు।
ననుఁగుఁదనము దనర - ననియె నిట్లు॥ 123

క॥ ఓడక పెంపుడు సింగఁపు।
గోడెవలె న్వచ్చెనీవు - కొమరుఁడ వకటా।
జోడయిన చేడియల విడ।
నాడి యునికి మనకు నొకటి - యై కన్పట్టెన్॥ 124

శా॥ అన్నా! చిన్నతనంబునుండి తగులై - యా ముద్దరాలెంతయు।
నిన్నన్నన్నననంచు వింటిఁ దనకు-న్నీ వేడ్క-దెల్పన్న నీ।
కెన్నం డేయని యానవాలిడియె నీ -వీతీరు చేడ్పాటుతోఁ।
జెన్నస్గాలుటలేల నా మిగుల రా-సింగంబు పెంపందుటన్॥ 125

గీ॥ మీఁదఁ గొండలొరగ - మేల్కనియు న్నిదు।
రించునట్టి మనసు - రెచ్చ ముద్దు।
గుమ్మయాపినట్టి - కమ్మఁజేకొని చవు।
లూరఁజదివె బాట - సారికిట్లు॥ 126

క॥ వలపుద్దెలుపఁగఁ జాలదు।
కలమ్ము మనచిన్ననాటి - కలసిమెలఁగుటల్।
తలపునకు వచ్చినయెడ।
న్నిలుచు న్నా యసుఋుదాఁచ - నేర న్బావా॥ 127

గీ॥ వావిమేనఱికము - పసితనంబుననుండి।
చనవుచేఁత యెంచి - కొనిన సొమ్ము।
దవ్వులయ్యె నిండు - జవ్వనపున్గోర్కి।
కఱవుదీర నెపుడు - కనెద నిన్ను॥ 128

గీ॥ మన తగులమున నీమేన - మామకూర్మి।
పూను తెన్నుననేర్పుచు - కొని మలపి।
గడియలోపల నెడఁబాటు - కడలిదాఁటి।
రమ్ము నీకల్మి బల్మి బిం - కమ్ములలర॥ 129

క॥ పలుమఱుఁ దనపై నీచూ!
పులు వాఱఁగ నెదుఁడెంద - మున్గొని నీ చే।
తులనంటి ముందుగాఁ బెం
డిలి నీ కీసవతి కమ్మ - నెఱపున్సుమ్మా॥ 130

సీ॥ చిలుక బూచులంకలి - జిలిబిలిగాంబలి -
సాం బాలుగాం దిన్న - చల్దిబువ్వ।
చిఱు జగడములాని - బిఱబిఱంబో త్రూని -
తనివితీరక యాడు - దాగుడింత।
పట్టుపంతములాడి - బాగుగాం గవంగూడి -
మెలపునం బాడిన - మేలుకొల్పు।
అంటు జంటగంగట్టి - దంటగా సిగ్గోటి -
నిలువు సంపంగిగున్న - తొలిసమర్త।

ఆనవాళ్ళవి నన్నుంగ - న్నారంజూప।
నేగు దెంచిన యీగాలి - ప్రోగుబొమ్మ।
మనసు వచ్చినయల్లని - స్మరులుకొల్పు।
బొగలుచున్నది నిక్కంపు - బొందియిచట॥ 131

క॥ అని వగమీఱంజదివి దా
పునంగల యచ్చెలువయంద - ము ద్దన కన్దో।
యినలందు కొంచూర్పుల నిడు!
చు నతడు చెలివాలునిమలం - జూచి యిటులనున్॥ 132

గీ॥ మొదట వావురెఱింగిన - ముద్దుచూపుం।
బిదపం గురులుంచుదాపున - బెదరుచూపుం।
దగిలి యొడంబాయంజాలని - దిగులుచూపుం।
గనులదోబూచి చూపు నా - కన్నెచూపు॥ 133

చ॥ అని దిగులందు నాతనికి - నంతటనూర్చుచు బాటసారి యి।
ట్లనెం జెలికాండ యచ్చెలువ-నంటకయేః యిటు వేగుచుంటి వే!
మునియోని నెల్లవేడుకల - నందంగంజేసిన గానిం బాసి పా!
కన్నె నిను పిలంచియైన నింక-గుందకు చూపుము రెయిమిం చెడిన

సీ॥ ఆకసంబున నడు - గంటి చుక్కలు అవ -
లట్లు చీఁకటినీట - నలరుచుండెఁ।
గరఁగిన వెండి నీ - ర్వరపిన తీరున -
నలలవాలుఁగ మీలు - తలుకుమీఱె।
మీఁదుక్రిందులఁబోలు - మింటినట్టనడుమ -
గారడి యద్దమై - కడలితోఁచె।
దొప్పచేతులవలెఁ - దూఁగాడు కరడము -
ల్గొప్పచందువల జో - కొట్టుచుండె।

చుక్కజాడలఁబోగయోడ - చొక్కుచుండె।
గాడు పెల్లెడలజ్జోల - పాడుచుండె।
నిగిడి గడియారమిదిగోఁ బ - న్నెండువేసె।
నిఁకఁ జెలిమికాఁడ మనము పం - డు కొనవలయు॥ 135

క॥ అని రాకొమరు న్నిదురకుఁ।
జొనిపి తనకుఁ గన్న మూఁత - చొప్పడ కుల్లం।
బున నగపడు తన చెలియకు।
ననఁగఁదొడఁగె బాటసారి - యడలుచు నిటులన్॥ 136

మ॥ తరుణీకన్గవఁబోలి తెల్వియెడ ని-ద్రన్జొక్కునద్దాంటిపా।
టరయన్బోవని నిన్ను నన్నెడపెనే-యక్కాళదయ్యంబు కా।
ని రవంతైనఁ దొలంగకుండునుగదా-నీరూపు నాలోన న।
ద్దిర నాకిద్దియెచాలుఁ జూచుకొనెద-న్దెల్లంబుగానెప్పుడున్॥ 137

క॥ నిడువాలుకనులు తీయసి।
నుడువులు ముంగురులు చెదరు - సుదురు న్మెల్పు।
త్తడిమేను సన్ననడుము షా।
గడఁ దగు నీనడక కనులఁ - గట్టున్జుమిత్రా॥ 138

సీ॥ అడుగులుగంద నె - న్నడుముఁ వడఁకె నీవు-
తిరిగిచూడక నీమ్ము - తెచ్చుహాయలు।
చెక్కిళ్ళకిరుగడల్చిపురు - చేతులఁజేర్చి-
మొప్పుగా నీవు పో - యున్యాదుతీరు।
డాకేలు వెన్నుమీఁ - దన్మోపి నెమ్మేన-
వంచుచు నీవు వ - డ్డించు చెల్వు।
కొనగోళ్ళ నీనియ - ల్దునుముచు నుడువుల-
మచ్చికతోడ నీ - విచ్చు సొగసు।

నన్నుఁగనినపుడెల్ల నీ-కున్న జోక।
నేను జబ్బుగనున్నప్డు-నీ యలజడి।
నాదు చుట్టములందు నీ-నమ్మకంబు।
నెందనుకఁదలపోయుదు-నెట్టులోర్తు॥ 139

కం॥ ఇదియేమి పోద్దెమోఁకద,
ముదితా నిన్దలఁచి నేను - పొందుకలవరం!
బెదకింపైతోచుచు ను।
న్నది యిటఁతక్కినతలంపు - లన్నిటికన్నన్॥ 140

ఉ॥ ఎన్నఁడు నిన్నుఁగన్దఁ జెవి — కింపుగ నీ నెరముద్దుమాట లిం
కెన్నడు విన్దనక్కట చె - లీ యిపుడెక్కడనున్న దానవో।
నాన్న యటంచు బిడ్డఁడను - నప్పుడు నీ యెద యెట్టులుండు న।
న్నన్న తొలంగుచున్న యుసు-ఱాసయెపోవఁగనీక నిల్పెదున్॥

గీ॥ అనుచుఁ బెక్కు తెఱంగుల - నతఁడుపొగలి।
నెగడునిద్దురఁగడకంటి - నీటఁదుడిచి।
అనుఁగుఁ జెలికానిఁ దెలవాఱె - నంతదెల్పి।
ముచ్చటించెనిటుల వగ - పున్మగించి। 142

శా॥ అన్నా హాయిఁగఁ గూర్కు-వట్టినదియే-పన్ జూడుమా యోడకు
న్నన్నన్నా వలువిచ్చి యెత్తుకొనకెం-తో లోఁతుగాఁ దోఁచు నె।
న్నన్నో కోస చేర నద్దర యిదే-మీ కొండలు న్నెట్టులు।
న్మిన్న న్మన్న సివెల్లి వెన్నెనుకకు-న్నెపర్వాలన్నెట్టెదున్॥ 143

చ॥ అదె కనమేగుపన్ను మెటు-లబ్బురమై పొడగట్టుచుండెఁ బ।
న్నిద మెునరించు గుజ్జమటు-నిల్చినయోడపయి న్నిడంబు లో।
ప్పిడమగ నన్నలద్దెలుప-వేగిరపాటున మిట్టిపల్లము।
గ్గదియుచుఁ జూడ తెప్పలల-లంబడి యిచ్చటి కేగుదెంచెడిన్॥ 144

గీ॥ అన్న నాకలిసువురు వా-కొన్న మిగుల।
నాస యుప్పొంగులూర సం - తోస మలర।
ఓడ డిగి పడవఁ జొచ్చి - యొక్క-గడియ।
కొడ్డునకుఁ జేరె హాయిగ - నన్నయంత॥ 145

ఆ॥ వారు తమకు నెదురు - వచ్చిన యారాచ।
కన్నె చెలులఁ గాంచి - కల తెఱంగు।
వినఁగ వేడ్క-పడఁగ - వివరించిరవ్వారు।
కేలుదోయి నొసటఁ - గీలుకొలిపి॥ 146

క॥ మమ్మేలు రాచకన్నియ।
మిమ్ము న్దనపూవుఁదోఁట - మేడఁ గలయఁగా।
నిమ్మొనరిచి తత్తరమున।
రమ్మని యిడె కెంపుటుంగ - రము గుఱుతిచ్చెన్॥ 147

క॥ అని చెలులిచ్చిన యుంగర।
మును గన్గవ నద్దుకొనుచు - ముద్దిడుకొన్న।
క్కు-నఁ గదియించుచుఁ దన చిటి।
కెన వ్రేలనమర్చి దాని - కిఁబలికె నతఁడున్॥ 148

ఆ॥ నీపసిండిచెలియ - నెమ్మోని జిగిదెల్పు।
నీదుకెంపుమోవి - నిగ్గుదెలుపుఁ।
గాని చెలువమనసు - గనిపెట్టి చెప్పక।
యుంటివేమొ ముద్దు - టుంగరంబ॥ 149

క॥ చెలియేమి చేయుచున్నది।
పలుమఱు నిడువాలుకనులఁ - బరవ్రాచు నీతోఁ।
బలికిన పలుకులు కలవా।
తెలుపుమనఁగఁ జెంతనున్న - తెలువ లలరుచున్॥ 150

ఉ॥ తెలిపిరి తేఁడ నీవు చను - దెంచుటకు న్వాలనెంచిచూప మా।
వెలదుక పెంపకంబు పసి - పిల్లని ముంగలఁగాయపండుల।
న్నిలుపుచు నీదు రాక విని - నివ్వెరతో నొకకొంతనమ్మక॥
వ్వాల నగపర్చువేడ్క కను - పండుగచేసెను మాకదెంతయున్॥

చ॥ కలకలనవ్వువేలుపుల - కై కయివోడ్చుచుఁ బైటదిద్దుకొం,
చలసట చూపుముంగురుల - నద్దములో సవరించు దిట్టచూ।
డ్కలఁబచరించు మమ్ముఁగనుఁ - గొంటకు సిగ్గలరించు నెత్తల॥
న్బలుమఱు నూఁచు మాచెలువ-పట్టుఁగఁజాలని వేడ్క మీఱుటన్॥

క॥ అని చెలులు సెప్పి తోడ్తోనఁ।
దనివిన్గొని రాచపట్టి - తనకై రోర్వ।
ర్చిన క్రొంబూఁదోఁట విడిది।
కనుఁగుంజెలికానితోడ - నరిగె బిత్తానన్॥ 153

ఆ॥ అపుడు బాటసారి - యారాచపట్టికి।
జరుగువేడ్కఁజూచి - సంతసించి।
యును మఱి తన చెలియ - యున్న చొప్పెటు గాంతు।
ననుచు నెమ్మది నను - కొనియెనిట్లు॥ 154

సీ॥ కొన్నాళ్ళు లడియాసఁ - గొనుచుండు డెందము -
చెప్పంగఁజేతలకెల్ల - నొప్పియొప్పి।
తలఁచని యిమ్మూలు తమయంతఁ జేకూరు -
నప్పుడు రానీక - రొప్పిరొప్పి।
కొన్నాళ్ళు పొట్టకే - కక్కుర్తికై యుందందఁ
దెన్నుమాలిన బొందిఁ - ద్రిప్పిత్రిప్పి।
యర్మిలి గనకుఁడో యయ్యలారాయని -
గొప్ప నా వలవంతఁ - జెప్పిచెప్పి।

అడియటులఁ గాని యెడ్తనేమి - యాదు నేను।
మరియు బ్రతుకుటయో మొండి - మొరడువలెను!
కాదు మనియెద నింక నీ - మీఁదనేమి।
యగును నాపని నానాట - నరుగుటకద॥ 155

గీ॥ జగముతో జోలి నాకుఁ గ - లుగుటవలన।
నామనసు దిట్టపడఁగ నిం - తవఱకైన।
నిల్వఁజాలితిఁగాని న - న్విడిచి యన్న।
మెఱుఁగని చెలి నా యెడఁ బాటు - నెట్లుసైఁచు॥ 156

గీ॥ పిల్లవాని నెవరికైనఁ - బెంచనిచ్చి।
యకట నను జూడఁగ్గరెడు - నాసదొఱఁగి।
నా గరిత నా మనుగడపు - నాదిపాదు।
బలిమిచేత నుసులుఱెడఁ బా సెనేమొ॥ 157

క॥ కానియెడ న్మగవాలక।
మూని మగువ లోన మిగుల - నుడుకుచు నే నెం।
దైన నగపడుదునోయని॥
తానూళ్ళన్బల్లెలందుఁ - దలడిలు నేమో॥ 158

గీ॥ తలిరుటడుగులలో ముండ్లు - దగిలెనేమొ!
పసిఁడి మేనెండ తాఁకునఁ - బడలెనేమొ!
పట్టుకొత్తనికురు లట్ట - గట్టెనేమొ!
నా కనుల పండువింకఁగా - వఁ బడదేమొ! 159

సీ॥ నిను జెప్పపాటైనఁ - గనకున్న నోర్వని -
కన్నులు కాయలు - కాయవలసె!
నీమాటలన్నసిం - తే విననేరని -
ములుచచెవులు చిల్లు - మోఁలువవలసె!
నీదు పేర్చువిగొంట - నిముస మేనియు మాన -
నట్టి నాలుక గడ్డి - కట్టవలసె!
గడియ సేపయిన ని - న్నెడసి నీరగుచుండు -
గుండె జల్బండరై - యుండవలసె!

కటకటా నాదు మేల్మి బం - గారుబొమ్మ!
నా బ్రతుకుపట్ట యెచటను - న్నావొ వాలు!
కన్నుఁగవ నీరు వరదలు - కార్చుచెల్లు!
కుందుచున్నావొ యిపుడున - న్నుందలంచి‖ 160

ఆ॥ విన్నఁబోయి యిట్లు వెత - చెందు శాఁజాట!
సారె మోముఁగాంచి - జాలి మించి‖
అపుడు రాచకొమరుఁ - డచ్చెలికానికిఁ!
దలఁపు మఱలునట్లు - పలికెనిట్లు‖ 161

ఆ॥ అయ్యొ యింకమీద - హాయి మనకుఁగల్గు!
నంచు గుఱుతు చెప్ప - నాకసంబు!
వేఁడిగాడ్పు వేస - విన్నాసి చల్లని!
మబ్బుఁగ్రమ్ముచున్న - మాడ్కిఁగంటె! 162

సీ॥ తొలితెల్లి కొండల - వలెనున్న మొగుళులు -
గొప్పలై నీలిరం - గులఁదనర్చె।
దూదిపింజెలలాగు - దొడ్డమబ్బుల నేకి -
కరువలిపఱపులు - గా నొనర్చె॥
వెండిచబుకుఁ ద్రిప్పి - వేసిన యట్టులు -
మెఱుముతోడుత బెద్ద - యుఱుముపుట్టె।
నేలఁగమ్మనితావి - నెగడించు చందంద -
వలుదలై లెక్కఁచి - న్కలు మొదలిడె।

మింటికి న్మంటికిఁదఱచు - మీఱ వాన।
డారలను తీఁగెలబిగించి - యూఱవ వడి।
వీణెవాయించు నెఱజాణ - గాణమూడ్కి।
నందముల గుప్పి గాలి పా - డందొడంగె॥ 163

గీ॥ వంగియుక్కున నొకచిఱు - తం గదించి॥
చూడు వచ్చెదు నెనతో యీ - మేడదరికి।
జడిసి పిల్లకు ఱెక్కలు - చాటుచేసి।
పట్టునఁ బర్వెడెడు కోడి - పెట్టవలెను॥ 164

క॥ అనుచున్దన మదిఁ ద్రిప్పఁగఁ।
గనుఁగవ నగపడఁగనీక - క్రమ్మిననీటిన్।
మున్నికొంగునఁ దుడుచుకొనుచుఁ।
గనుఁగొని యా బాటసారి - కడు నమ్రమునన్॥ 165

తే॥ లేచి నిలిచి నిదానించి - చూచి కేలు
దోయి తట్టుచు నెగురుచు - దొడ్డనోట।
నదిగొ నాదాది నాయయ్య - యిదిగొఁగంటి।
ననుచు నెదురేగె నేస్తున - కబ్బురముగ॥ 166

క॥ అప్పుడు దాదియు నాతనిఁ।
జప్పునఁ బరికించి పోల్చి - సరగ ననియె మా।
యప్పా నీబిడ్డండిదె।
యొప్పంగ నీయాలు నిచట - నున్నది సుమ్మా! 167

ఆ॥ ఇచటి రాచకూఁతు - రెంతయుఁ గూర్మితో।
నమ్మఁ బెంచుచుండె - మా మొఱ విని।
వెదకి వెదకి విసికి - సాదఁ జొత్తునంచు నీ
కడఁతి నేఁడు గట్టి - పట్టుఁబట్టె॥ 168

ఆ। పాలు పొంగుచూపి - పైమూఁత లుబికించి
పడెడు పోల్కి-డెంద - ముడికి నిదుర
కైన నుబ్బి కనుల - యందు నీరై పొర్లుఁ
జెలియ వంత యెంత - చెప్పఁదాన॥ 169

గీ॥ ఇచట బుడుతనికి సద్దలి - యిడుచు నేను।
దిరుగఁ జప్పునఁ బెన్వాన - గురియఁ జొచ్చె
అంత బిఱబిఱ నీమేడ - చెంతఁ జేరఁ।
గంటఁబడినావు మానోము - పంటవలెను॥ 170

క॥ అని చెప్పినఁ దత్తఱపా।
టు నెమ్మి యుబ్బరమతఁడు క - డున్గని తన మే।
ల్కనిపించు మనుచు నద్దా।
ది నాలికడకంపి చేరఁ - దీసి కొడుకనిన్॥ 171

ఉ॥ అక్కునఁ జేర్చు ముద్దిడు న - హోయని ముచ్చటలూరుఁ జిన్ని నా।
చక్కనితండ్రి నిన్నెడయఁ - జాలితినే యని కంటనీరిడు।
నక్కెఱ వెట్టు మచ్చికనొ - నర్చుఁ గురుల్దుడుచు న్నగించు న।
న్మక్కనిపించు విద్దియముఁ లాడఁగఁ జేసెడు మాటిమాటికిన్॥ 172

ఆ॥ బాలసారి యంతఁ - బట్టఁజాలని వేడ్కఁ।
జెలఁగి సంగడీని - చేతికీఁదన।
యసుఁగుఁగొడుకునిచ్చి - యడఁకువ పెంపార।
నొసటఁగేలు వెఱాడ్చి - నుడివెనిట్లు॥ 173

గీ॥ మిగుల నట్టేట గ్రుక్కలు - మ్రింగుకొనుచు।
నట్టు కొట్టుకొనెడుపట్ల - పట్టునిలుపు।
నడుగు నీయయ్యగా నొడ్డు - నందుఁజేర్చు।
నోడగా నీవు నన్నుఁగా - పాడినారు। 174

ఉ॥ ఇంచుక వాండ్రడనైనఁదమ-కెక్కుడుగాఁగనుచుంద్రు కోర్కెకా।
సించక కొల్చుకొంద్రిడుము - చేసిన వారల కేని మాఱుచె।
ల్లించరు కల్లలెన్నఁడు గ - డించరు మిక్కిలికూర్మి యెల్లెడం।
బెంచుదు రేల్న వారలిఁక - మిమ్ముఁదలంచినఁగీడులంటునే॥ 175

ఆ॥ మునుపు నీటిలోన - మున్గి యూపిరి యాడ।
కున్న మాడ్కి నిడుము - లొందుచుంటి।
ఇపుడు పైకిదేలి - న పగిది మీప్రాపు!
వలన మించి మంచి - బ్రతుకుగంటి॥ 176

ఆ॥ అనుచుఁ బల్కఁగ విని - యా రాచకొడుకనె।
సంగడీఁడ యింత - సంతసంబు।
మనకు సమకుఱుటకు - మా యయ్యకత మత।
డొర మాఱు వేలు - పనఁగవచ్చు॥ 177

గీ॥ అయ్య నీయాలుకాఁబోలు - నదిగొ వచ్చు
చుండె నిరుదట్లఁ జెలువల - నొప్పమీఱి।
మీఁదియంతరువందు నే - మెలఁగుచుందు।
మించి మీరిచ్చటున్నచ్చ - టించుకొనఁడు॥ 178

క॥ అని రాచపట్టి చనె నె।
ల్లును వెన్నెలనుచందమామ - కొమరున దాచి॥
న్మనుకొని తనయిల్లాల్రాఁ॥
గనుఁగొని యాబాటసారి - కనుపండువుగాన్॥ 179

సీ॥ పిదప నయ్యాలు మగలు పె - న్వేడ్కనొండొ।
రువుల కౌఁగిళ్ళలో బల్ల - డవుగఁ జొక్కి।
నంతఁ బెనిమిటితోడ నా - యతివ పలికె।
జాలి మనసిగ్గు - కన్గవమేళగింప॥ 180

క॥ నీ కౌఁగిటఁబడు నాడట।
చేకూరు ననుకొనలేదు - చీఁకటిగా నిం।
దాక నగపట్టె నంతయు।
నాఁకలి నిద్దురలు దవ్వ - లయ్యెన్నమ్మా॥ 181

గీ॥ ఆసయు నృందియము డెంద - మందుఁ బెనయ।
నెంతయో యోచిఁ తుదకిసు - మంతయైన।
ముందు తెరుకువయగపట్ట - మిం దెగించి।
చిచ్చు చొరఁబాఱనుంటి ని - క్కచ్చితోడ॥ 182

గీ॥ అనుచుఁబల్కెడు మగువ న - క్కునగదించి।
కురులు దువ్వుచు ముద్దులు - గొనుచు బాట।
సారి యనె వేల్పు నెమ్మి నో - చాన మనకుఁ।
దెరలె నిక్కట్టులెల్లనా - తెరవువినుము॥ 183

సీ॥ అపుడట్లు మున్నిటి - యందుఁ బెన్గాలికిఁ-
దలవిల్లు నోడచా - పలను డించఁ।
జని మెట్ట తాకునఁ - జప్పనఁ బ్రుల్ళిపైఁ -
బడితి నేమని చెప్ప - వాఁడఁ బిదప।

ముస్గితేలుచు నదే - మూలకోకొట్టగఁ -
బడి యొకంతటఁ దెల్వి - వడసి యొడ్డు।
చేరితినని పోల్చి - చేతులున్నాళ్ళు మె -
ల్లనఁగూర్చుకొని లేచి - నిను దలంచి।

కోలఁబతికితినని యేడ్చి - యేడ్చి సూది।
కొండమీఁదు నొక జేని - దండకరిగి।
వాని నగరున నీడుచే - వ్రాలు చదివి।
మంచినోమున నిన్ను గ - మ్మఱఁగలసితి॥ 184

పడఁతీ వెనుకటి వంతల।
కడలవలదు మనకు హాయి - నందించిన రా।
కొడుకదె నడతెంచెడు సంఁ
దడితో నేనచటికేగ - ద నని పలుకుచున్॥ 185

౫॥ వడివడి నేగి యిట్లనియె - బాపురె యేలిక వేడ్కలెవ్వియో।
పాడమినయట్లు తోఁచెననఁ-బొంగుచు రాకొమరుండు సెప్పెని।
క్కడి మన యక్కఱల్బ్వనఁగెఁ - గాంచితి మామ నతండు నాకొ
డంబడి తనకూఁతునిచ్చుటకు-మాటనొసంగెను జుమ్మి నెయ్యుఁడా॥

౩। నన్నుఁబోలువాని - నా మామ వెదకియుఁ।
గాంచలేక యిట్టు - కట్టనడియె।
వేఱు నడతలగుటఁ - బెండ్లి మా నగరున।
నలువుకొనఁగ సెల వొ - సంగినాఁడు॥

౩॥ అనుచు నతఁను పల్కి - నంతఁజెలులుల్బ్చుట్టు।
గొల్చుచుండఁ బెండ్లి - కూఁతురరుగు।
దెంచె హాయాయలుమీఱ - దివ్యాలయందునఁ।
దనరు మేటి తెలి మ - తాబువలెను॥ 188

క॥ అప్పుడడుగులు నడచబడ।
గుప్పున బూచావులీను - కొప్పుసడల సి।
గ్గొప్పు బసినాటి చనవున।
నప్పుడుతుక మగనికేలి - నంది బిఱాసన్। 1×9

గీ॥ ముత్తెపు జిఱునగవు మొల - కెత్తుచుండ।
జీకటి మెఱుపు వాల్చూపు - చిమ్ముచుండ।
పల్కు తల్కుల బయ్యెద - కొంగు సరదు।
కొంచు బావా! యనుచు - బల్కరించునంత॥ 190

నట్టువు॥ పొంగుచు మేనుగగుర్పొడువన్నమి - పొదలంగ బువ్విలుతుని వలె రా।
సింగము మైమఱపుంగొని చెంగటి - చెలువగనుగొనక కవుగిలిలో
నం గదియించి తనుం గడుమద్దిడ - నగి చెలి పెనగిఁఱులు నటు క।
న్నుంగవ తార్పులబయ్యెద జాఱ్పుల - నంబలునాఱునెఱపె జెలువముగాన్॥ 91

గీ॥ ఇట్లు బులువుమున్నిటిలో - నీదులాడు।
వారిదోడ్కొని యాబాట - సారి కడలి।
దాటి కొన్నాళ్ళకు నదన - మేటిసంగ।
డీని నప్పెండ్లికొడుకు తం - డ్రినిగని యనె॥ 192

క॥ తేడా కను నీకొడుకు।
న్గోడలిని నీ్వరె నాడు - కోమలి బుడుతల్।
నేడు మొద లీ్నవారము।
వేడుకతో మమ్మునింక - బెంచగవలయున్॥ 193

ఆ॥ అనఁగ జేఁడు వలికె - నా బాటసారితో।
మీరు మేముకలసి - మెలసి హాయి।
చెలఁగ మనుదమింకఁ - గలకాల మొక్కటి।
యగుచుఁ బాల నేయి - యలరుమాడ్కి॥ 194

చ॥ అనవిని బాటసారి కడు - హాయిగ నంతటనుండి కోరిన।
ట్లనయముఁ దన్విమీర జగ - మంతయు నొక్కటఁదానయైన తీ।
రున నెదురెందునన్గనక - క్రొత్తతనర్పుల నిచ్చలందుచు।
న్మనుగడ రేపుమాపులొక - మచ్చుగ నెల్లెడ మెప్పుఁబొందెడున్॥

— 0 —

# శ్రీ నారాయణ దాస

# జీవిత పంచాంగము

31-8-1864 జననము (రక్తాక్షి శ్రావణ బహుళ చతుర్దశి).

1869 శివరాత్రి – స్వప్రజ్ఞయా భాగవత బహుమాన గ్రహణము.

1874 సంగీతాధ్యయనార్థము వాసా సాంబయ్యగారితో బొబ్బిలి ప్రయాణము.

1875 తల్లిదండ్రులతో కాలినడకను జగన్నాథ యాత్ర.

1877 సింహాచలయాత్ర – పితృవియోగము.

1880 విజయనగరములో ఆంగ్ల పాఠశాలా ప్రవేశము.

1883 హరికథావతారము – విజయనగరము వేణుగోపాలస్వామి ఆలయములో ప్రథమ కథాగానము – 'ధ్రువచరిత్ర' రచనము.

1884-85 ఉత్తరదేశమున హరికథా యాత్ర–ఛత్రపురమున ఒక్కరాత్రిలో 'అంబరీషచరిత్ర' హరికథారచన, మరునాడదియే ప్రదర్శన–లోకనాథము గ్రామమున మొట్టమొదటి సంగీత సాహిత్యాష్టావధానము.

1886 మెట్రిక్యులేషను పరీక్షలో ఉత్తీర్ణత – విశాఖపట్టణమున రెండు నెలలలో పంద్రెండు హరికథలు – విజయనగరములో విక్టోరియారాణి జూబిలీకి ప్రభుత్వాహ్వానముపై హరికథాగానము–'గజేంద్రమోక్షణ' రచన – వివాహము – వీణావాదనాభ్యాస ప్రారంభము.

1886-88 విశాఖపట్టణమున F. A. చదువు – ఖాసింకోట జమీందారుగారిని రెండు హరికథలు చేసి మెప్పించి స్కాలరుషిప్పు సంపాదించుట – విశాఖలో 80 హరికథలు – అల్లిపురము జమీందారు హవేలీలో అనేకావధానములు – పిఠాపుర రాజ సన్మానము.

1888-89 బాటసారి కావ్యరచన – కాకినాడ నాటక సమాజము వారికి కాళిదాస 'విక్రమోర్వశీయ' రూపక ప్రదర్శన శిక్షణ – రాజపాత్రధారణ – బందరులో టికెట్టు పెట్టి సంగీత సాహిత్యాష్టావధానము – కొందరు సంగీత విద్వాంసులకు శృంగభంగము చేయుట.

1890 దంభపుర ప్రహసన రచన – సారంగధర నాటక రచన – గంజాము మండల పర్యటన – ఉర్లాము బుకులాము అందు హరికథాగానము.

1891 మార్కండేయ చరిత్ర రచన.

1894 స్వీయచరిత్ర రచన-మదరాసులో రావ్ బహదూర్ పనప్పాకం అనందాచార్యులవారి నివాసమున హరికథా గానము – 25-8-94 న బెంగుళూరులో మైసూరు ప్రభువుముందు సంగీత కాలక్షేపము, హరికథాగానము-తథాపి సత్కారము.

1895 మైసూరు ప్రభువుచే పసరా దర్బారులో ఘన సన్మానము – ఆనంద గజపతిగారి ఆదరణ–సత్యవ్రతి, సూర్యనారాయణ శతకముల రచన– భాసింకోట కోటలో హరికథాగానము, తిరుపతి వెంకట కవుల శ్లాఘ.

1898 ప్రహ్లాదచరిత్ర రచన, (అప్పటికి రుక్మిణీకల్యాణ. హరిశ్చంద్ర చరిత్రలు. శ్రీకృష్ణజననము సంస్కృత హరికథ విరచితములు).

1900-1901 ఉర్దూ పార్సీ అరబ్బీ భాషల అభ్యాసము,

1902 భీష్మచరిత్ర, సావిత్రీ చరిత్రముల రచన.

1903 ఏకైక పుత్రిక సావిత్రమ్మ జననము.

1904 ప్రత్యేకాహ్వానముపై బెంగుళూరు దాక్షిణాత్యగాయక మహాసభలలో రుక్మిణీకల్యాణ హరికథాగానము-అందు దక్షిణామూర్తిపిళ్లె అను మార్దంగికునకు గుణపాఠము – కాకినాడ సరస్వతీ గానసభా స్థాపనము. (నాటినుండి 1942 వరకు ప్రతియేట తత్సభా ప్రారంభోత్సవము దాసుగారి కథాగానముతోనే ప్రారంభమగుట ఆచారము).

1905 మాతృ వియోగము.

1908 భంగు వ్యసన త్యాగము – ముకుంద, శివ శతక మృత్యుంజయాష్టక రచన.

1910 'తారకమ్' అను సంస్కృత ప్రబంధరచన – జర్మన్ ప్రొఫెసర్ గిల్డ్నరు కృత శ్లాఘ.

1911-12 రాజమహేంద్రవరమున వీరేశలింగము పంతులుగారిచే నవరత్న భుజకీర్తిప్రదాన సన్మానము.

1912-13 విజయనగరమున రీవా సర్కార్‌చే సన్మానము.

1913 కాశీయాత్ర - అలహాబాదులో జానకీబాయి మెప్పు - కలకత్తాలో 'శ్రీకృష్ణజననము' హరికథ - విశ్వకవి రవీంద్రుని ప్రశంస.

1914 బందరులో వీణావాదన ప్రజ్ఞకు చల్లపల్లి ప్రభువులచే గండపెండేర సన్మానము - కాశీ శతక రచన - (1908-1914 సం॥ల నడుమ దేశమున పలుతావుల హరికథా కాలక్షేపములు, ఘన సన్మానములు.)
నూజివీడులో గజారోహణ, నందిగామలో బ్రహ్మరథ సన్మానములు. పంచతాళప్రజ్ఞ పరిఢవించి సుబ్రహ్మణ్యయ్యరు వీరఘంటా వలయము విప్పించి, పంచముఖీ పరమేశ్వరు డను బిరు దందుట.

1916 భార్యా వియోగము - యథార్థ రామాయణ రచన.

1919 విజయరామగజపతి సంగీతకళాశాల ప్రిన్సిపాలు పదవి నధిష్ఠించుట.

1921 రామచంద్ర శతక రచన.

1922 పసుమర్తి కృష్ణమూర్తిగారి పార్వతీకళ్యాణ యక్షగానము కృతిపతిత్వము - 'నవరస తరంగిణి' ప్రకటన.

1923 కాకినాడ కాంగ్రెసు మహాసభలో హరికథా కాలక్షేపము - సరోజినీదేవి ప్రశంస లందుట - ఇంగ్లండులోని Empire Exhibition కు భారత సంగీత ప్రతినిధిగా ఆహ్వానము (కాని వెళ్ళలేదు).

30-8-1924 విజయనగరములో షష్టిపూర్తి మహోత్సవము.

1927 కి ముందు 'వెన్నుని వేయిపేర్ల వినకరి' (విష్ణుసహస్రనామ సంకీర్తనము) రచన.

1927 మదరాసు అఖిల భారత సంగీత పరిషత్ప్రారంభోత్సవములో స్వవిరచితములైన 'స్వరాక్షర' కృతులను పాడి ఆచార్య పి. సాంబమూర్తి ప్రభృతుల ప్రశంస లందుట.

1928 మదరాసు పుర ప్రముఖుల మహాసభలలో హరికథలు చేసి "ఆంధ్రదేశ భూషణము"గా ప్రశస్తులగుట.

1929 'అచ్చ తెలుగు పలుకుబడి' 'వేల్పుమాట,' 'మ్రొక్కుబడి' రచన - విజయనగరములో నవగ్రహాలయ ప్రతిష్ఠ.

1930 'వేల్పువంద,' 'హరికథామృతమ్' ప్రచురణ. 'గౌరప్పపెండ్లి' రచన.

| | |
|---|---|
| 1931 | గుంటూరులో జరిగిన సప్తమ అఖిలాంధ్ర గాయక మహాసభ కధ్యక్షత – అలక నారాయణ గజపతి ప్రభువుతో నీలగిరి ప్రయాణము–అక్కడ వివిధ సంస్థానాధీశులను గానముచే మెప్పించుట |
| 1932 | తేది 11–2–32 న కొత్తపేటలో హరికథా భవనమునకు శంకు స్థాపనము – ఉమరుఖైయాము రచన, ప్రచురణ. |
| 1933 | విశాఖపట్టణమున ప్రభల లక్ష్మీనరసింహముగారిచే సన్మానము – రాజా విక్రమదేవవర్మగారిచే "సంగీత సాహిత్య సార్వభౌమ." 'భారతితీర్థ' సంస్థచే "ఆటపాటలమేటి" బిరుద ప్రదానము. తేది 8–2–33 న విశాఖపట్టణమున జరిగిన యొక సభలో "శృంగార సర్వజ్ఞ" బిరుద ప్రతిగ్రహణము. తేది 9–11–33 న తునిలో బ్రహ్మరథ సన్మానము. |
| 1936 | సంగీత కళాశాలాధ్యక్ష పదవీ విరమణము – హైదరాబాదులో ఆంధ్ర మిత్రమండలి సన్మానము. |
| 19–5–1937 | ఇల్లెందు పుర వాస్తవ్యులచే పండిత సన్మానము. |
| 1938 | సశిష్యముగా రామేశ్వర యాత్ర–పుదుక్కోట తిరువాన్కూరుదర్బారు సన్మానములు–కన్యాకుమారీ దర్శనము–"దశవిధరాగనవతి కుసుమ మంజరి" రచనము–చెన్నపురి ఆంధ్ర మహాసభా సన్మానము. |
| 2–2–39 | బార్నువెల్ దొర 'నోబెలు' బహుమతి లబ్ధికై ప్రోత్సహించుట (కాని దానుగా రా ప్రయత్నము చేయలేదు). |
| 10–4–39 | మదరాసులో మరియొక సన్మానము. |
| 1939–43 | "సీమపల్కువహి" అను దేశ్యాంధ్రనిఘంటు నిర్మాణము : ఆయుర్వేద పరిశోధనము–"మన్కిమిన్కు"రచనము; "జగజ్జ్యోతి"–రచన– |
| 1–5–43 | విజయనగరములో ఆంధ్ర కళాపరిషత్ప్రారంభోత్సవ సభాధ్యక్షత. |
| 1943–45 | 'తల్లివిన్కి' రచన, (లలితాసహస్రనామమునకు దేశ్యాంధ్రవివృతి). |
| – –1945 | పదమపదప్రాప్తి (మనుమనికి మళ్ళాచి రాగా భగవంతుని ప్రార్థించి దానిని తా నాకర్షించుకొని మనుమని బ్రతికించిరని ప్రతీతి). |

[పరికల్పన : ఆచార్య యప్పీ జోగారావు]

# దాసభారతీ ప్రచురణములు

1. మేలుబంతి : చాటు ప్రబంధము (అనేక పటములతో) పుటలు 280. వెల 12 రూ. సంపాదకుడు : యస్వీ జోగారావు.

2. కచ్ఛ క్షేత్రశుక్తులు : దాసుగారి సర్వకావ్యములనుండి యేర్చికూర్చిన పలుచక్కని పద్యముల సంకలనము. పుటలు 200. వెల 10 రూ. సంపాదకుడు : యస్వీ జోగారావు.

3. వ్యాసపీఠము : భాషా సాహిత్యజీవిత సంబంధులగు అనేక విషయములపై విమర్శనాత్మకములు, సృజనాత్మకములు నగు వ్యాసముల సంపుటి - పుటలు 370. వెల 20 రూ. సంపాదకుడు : యస్వీ జోగారావు.

4. నా యెఱుక: దాసుగారి స్వీయచరిత్ర అనేక(పటములతో)పుటలు 450. వెల 22 రూ॥ సంపాదకుడు : యస్వీ జోగారావు.

5. తల్లివిన్కి : లలితసహస్రనామముల పరమార్థ ప్రకాశిక - అచ్చ తెలుగుపద్యములందు వివృతి. పుటలు సుమారు 310. వెల 15 రు. సంపాదకులు : ఆచార్య శ్రీ ఓరుగంటి నీలకంఠశాస్త్రి.

6. సంస్కృత శతక ద్వయము (కాశీ, రామచంద్రశతకములు - శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారి తెలుగు & డాక్టర్ శ్రీ "భాను"గారి హిందీ అనువాదములతో) సుమారు 210 పుటలు. వెల 7 రూ.

7. పంచశతి : (పూర్వనారాయణ, శివ, ముకుంద, సత్యవ్రత, వేల్పువంద) సుమారు 120 పుటలు. వెల 5 రూ. సంపాదకుడు : శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు.

8. నూఱుగంటి : (నీతికథా మంజూష) సంపాదకుడు : శ్రీ మన్నవ గిరిధరరావు. సుమారు 80 పుటలు. వెల 3 రూ.

9. చాటసారి (పద్యకావ్యము) సుమారు 58 పుటలు. వెల 4 రూ.

10. జగజ్జ్యోతి (భారతీయ సంవిత్సర్వస్వము) (శ్రీ పేరి సూర్యనారాయణశాస్త్రిగారి సంక్షిప్తీకరణము) పుటలు 180 వెల 10 రూ.

11. మహాకవి శ్రీ ఆదిభట్ల నారాయణదాస చరిత్రము. కృతికర్త శ్రీ యం. వి. ఆర్. కృష్ణశర్మ, పుటలు 220. వెల 6_50 రూ.

12. The Lights of the worlds - An abridgement and translation of the Jagajjyoti, an astounding product of learning and genius of Narayanadas by Sri Peri Suryanarayana Sastri B. A. L. T. (dealing with the Eighteen disciplines of the ancient Indian wisdom with Intr.duction by Prof. G J. Somayaji M. A. L. T.) 200 pages. Price 10 Rs.

13. నవరసతరంగిణి : షేక్స్పియర్, కాళిదాస మహాకవుల కృతుల లోని కవితాసౌందర్యము, కవితామధురిమ, భావనావైశిష్ట్యము లను తులనాత్మకముగా, నవరసముల సమన్వయముతో సాగిన దాసుగారి విశిష్ట గ్రంథమిది. పుటలు 750. వెల 80_00 రూ.

## అచిర కాలములో

14. సారంగధర : ధర్మవరము వారి 'విషాద సారంగధర' నాటకము తరువాత అంతటి బహుళజనాదరణము నందినది దాసుగారి 'సారంగధర'. ప్రాక్ ప్రతీచీ నాటకనిర్మాణ మార్గములను రెండింటిని చక్కగా మేళవించి చేసిన రచన యిది.